RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -211 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 30 మే 2025



# ఆర్థిక ఉగ్రవాదులను ఏరేస్తాం..!





## కడప మహానాడులో చంద్రబాబు ఉద్వేగ పూరిత ప్రసంగం

### ఇటుక.. ఇటుక పేర్చి రాష్ట్ర పునర్నిర్మాణం

- ఒక్కో ఇటుక పేరుస్తూ వస్తున్నాం
- సంపద సృష్టించడమే తెలుగుదేశం పార్టీ విధానం
- గొడ్డలిపోటు రాజకీయాలకు టిడిపి దూరం
- కష్టాలు చూసి బెదిరలేదు.. సవాళ్లకు పారిపోలేదు.
- ఉగ్రవాదులనే కాదు..ఆర్థిక ఉగ్రవాదులను తరిమి కొట్టాల్సిందే
- రాజకీయాల ముసుగులో ల్యాండ్, శాండ్, మైన్స్ దోపిడీ
- డ్రగ్స్, గంజాయి అమ్మితే అదే చివరి రోజు
- ఆడబిడ్డల జోలికి వస్తే అవే వారికి అంతిమ ఘడియలు
- కలసికట్టుగా సాగితే వైకాపా మటుమాయం తప్పదు

**కడప, మే 29 ఆంధ్ర ప్రగతి :** విధ్వంసానికి గురైన రాష్ట్రం పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఒక్కో ఇటుక పేరుస్తూ పునర్నిర్మాణానికి అంకితమై పనిచేస్తున్నామని తెలుగుదేశం అధినేత, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వైనాట్ గొడ్డలిపోట్లు అనేవి మన విధానం కాదు. ప్రతిక్షణం కష్టపడి పనిచేయడం మన విధానం. కష్టాలు చూసి బెదిరిపోలేదు.. సవాళ్లు చూసి పారిపోలేదు. క్లైమోర్ మైన్లకే భయపడలేదు.. సమస్యలకు భయపడతానా అంటూ వ్యాఖ్యానించారు. ఇటుక, ఇటుక పేర్చుతూ విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం. పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడం నా జీవిత ఆశయం. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నా కష్టం నాకోసం కాదు.. నన్ను నమ్మిన జనం కోసం పాటుపడుతున్నానని అన్నారు.

మిగతా 2లో



## బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేసే కుట్రలు

- ముదిరి పాకాన పడ్డ కెసిఆర్ కుటుంబ రాజకీయాలు
- కల్వకుంట్ల కుటుంబలో రాజకీయ తుఫాన్
- తనపై లేనిపోని కథనాలు..పెయిడ్ ఆర్టికల్స్
- కెసిఆర్ మాత్రమే మా నాయకుడు
- ఆయనను నడిపించే మొగోళ్లా మీరు
- కెసిఆర్ తప్ప మరొకరి నాయకత్వాన్ని అంగీకరించం
- కెసిఆర్‌కు నోటీసులు వచ్చినా స్పందించని నేతలు
- కావాలనే నిజామబాద్‌లో నన్ను ఓడించారు
- నా జోలికి వస్తే...నేనసలే మంచిదాన్ని కాదు
- కెటిఆర్ లక్ష్యంగా నిప్పులు చెరిగిన సోదరి కవిత



2లో

## ట్రంప్ కు భయపడి యుద్ధం ఆపారు...

### మోదీ కాలం చెల్లిన రూపాయి: రేవంత్ రెడ్డి

**ఇందిరమ్మ ధైర్యం మోదీలో లేదు**

**దేశ ఆత్మగౌరవాన్ని ట్రంప్ కాళ్ల దగ్గర పెట్టాంటూ ఆగ్రహం**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడికి తలొగ్గి, పాకిస్థాన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ప్రధాని మోదీ అర్థాంతరంగా నిలిపివేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు.మిగతాది 2లో...

## రేషన్ డీలర్లూ.. నమ్మకాన్ని నిలబెట్టండి



2లో

**: మంత్రి నాదెండ్ల**

**జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ**

**కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి: డీలర్లకు మంత్రి నాదెండ్ల సూచన**

## గద్దర్ అవార్డుల ప్రకటన

- ఉత్తమ చిత్రంగా కల్కి మూవీ
- ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్
- ఉత్తమ నటిగా నివేదా థామస్
- ఉత్తమ గాయనిగా శ్రేయా ఘోషాల్
- వివరాలు ప్రకటించిన జయసుధ, దిల్‌రాజ్



8లో

## తల్లుల కన్నీటికి బదులు తీర్చుకున్నాం

**పాకిస్థాన్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాం**

**పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం**

**సిక్కిం 50వ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో వర్చువల్‌గా ప్రధాని ప్రసంగం**



**మే 29 ఆంధ్ర ప్రగతి**

పహల్గామ్ ఉగ్రదాడిని మానవత్వంపై జరిగిన ఘోరమైన దాడిగా అభివర్ణించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఈ దాడిలో తల్లుల సిందూరాన్ని దూరం చేసిన వారికి 'ఆపరేషన్ సిందూర్' రూపంలో గట్టి సమాధానం ఇచ్చామని స్పష్టం చేశారు. ఉగ్రవాదులు మన దేశాన్ని విభజించాలని చూశారని, మతం పేరుతో పాకిస్థాన్ విభజన రాజకీయాలకు పాల్పడిందని ఆయన మిగతాది 2లో...

## మీ రెడ్ బుక్ బెదిరింపులు భయపడేది లేదు

**రాష్ట్రానికి ఏం చేశారో చెప్పండి చూద్దాం**

**-టిడిపికి గడికోట్ శ్రీకాంత్ సవాల్**




2లో

# ఆర్థిక ఉగ్రవాదులను ఏరేస్తాం



(మొదటి పేజీ తరువాయి)

మూడ్రోజుల కడప మహానాడు ముగింపు సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో చంద్రబాబు ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. దేశానికి ఉగ్రవాదుల వల్ల చాలా నష్టం. రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదుల వల్ల కూడా అంతే నష్టం. ఆర్థిక ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం. రాజకీయాల ముసుగులో ల్యాండ్, శాండ్, మైన్స్ దోచేశారు. డ్రగ్స్, గంజాయి అమ్మితే అదే చివరి రోజని హెచ్చరిస్తున్నా. ఆడబిడ్డల జోలికి వస్తే అవే వారికి అంతిమ ఘడియలు అని హెచ్చరించారు. మనం కలిసికట్టుగా ఉంటే.. వైకాపా అడ్రస్సే ఉండదని చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవుని గడపలో తొలి మహానాడు సూపర్ హిట్ అయిందని చంద్రబాబు అన్నారు. కడప..తెలుగుదేశం పార్టీ అడ్డా అన్నారు. అది నిరూపించేందుకే ఇక్కడ మహానాడు నిర్వహించామన్నారు. అన్ని దారులు కడపవైపే ఉన్నాయి.. పార్టీ శ్రేణులతో కడప దిగ్బంధమైంది. కడప గడపలో మార్పు కనిపిస్తోంది. అహంకారంతో విర్రవీగే వారికి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. వైకాపాకు రాయలసీమలో 7 సీట్లు వస్తే.. కడప జిల్లాలోనే కూటమి 7 గెలిచింది. 2029 ఎన్నికల్లో ఉమ్మడి కడపలో పదికి పది స్థానాలు గెలవాలి. తెదేపా కార్యకర్తలే నా బలం, బలగం. మొన్నటి విజయం వెనుక కార్యకర్తల పోరాటం, త్యాగం, కష్టం ఉంది. గత పాలనలో హింసా రాజకీయాలు, కేసులు, అణచివేతలు రాజ్యమేలాయి. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిస్తామని తెదేపా, జనసేన, భాజపా కూటమి ఏర్పాటు- చేసి ప్రజలముందుకొచ్చాం. 94 శాతం స్ట్రయిక్ రేట్‌తో అదిరిపోయే విజయం సాధించాం అని వివరించారు. ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందిస్తాం. జూన్ 12 నాటికి 500 సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయి. వాట్సప్‌లో హాయ్ అని పెడితే పనులు జరుగుతాయి. 2027 డిసెంబరు నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. గత పాలనలో భూతానికి పరిశ్రమలు వెనకడుగు వేశాయి. భూతాన్ని శాశ్వతంగా భూస్థాపితం చేస్తున్నామని హామీ ఇచ్చా. రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత నాది. రాయల సీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తాం. రాయలసీమ అభివృద్ధికి బ్లూప్రింట్ ఉంది. ఆరు నెలల్లో కడప హజ్‌హౌస్ పూర్తి చేస్తాం. కర్నూలుకు హైకోర్టు బెంచ్ తప్పకుండా వస్తుంది. జూన్ 12లోగా కడపలో రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తామని చంద్రబాబు ప్రకటించారు. జన సముద్రంతో కడప నిండిపోయింది అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మంచి చేస్తే ప్రజలు అండగా ఉంటారని కడప ప్రజలు నిరూపించారు.. ఉదయం నుంచి అన్ని దారులు కడప వైపే చూస్తున్నాయి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జరిగిన మొదటి మహానాడు సూపర్ హిట్ అయింది.. కడప గడపలో మార్పు వస్తుందని ఆనాడే చెప్పాను.. అహంకారంతో విర్రవీగే వారికి కడప జిల్లా ప్రజలు బుద్ధి చెప్పారు.. 2029లో పదికి పది సీట్లు సాధించడానికి మీరు సిద్ధమా.. సార్వత్రిక ఎన్నికల్లో రాయలసీమ ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు.. రాయలసీమలో వైసీపీకి ఏడు సీట్లు- వస్తే, కూటమికి అధిక సీట్లు- వచ్చాయి.. ఓడిపోయిన పార్టీ ఇప్పటికీ అర్థం చేసుకోలేదు అర్థం చేసుకోదు కూడా.. ప్రజల జీవితాల్లో మార్పు తేవడానికి పుట్టిన పార్టీ టీడీపీ.. ప్రపంచంలోనే ఒక కేస్ స్టడీ వైసీపీ అని చంద్రబాబు మండిపడ్డారు. ఇక, ఎన్నికల్లో గెలుపులు ఓటములు కొత్త కాదు.. కార్యకర్తలే నా బలం బలగం అని సీఎం చంద్రబాబు అన్నారు. జనసేన, బీజేపీతో కలిసి కూటమి ఏర్పాటు- చేసాం.. దాని ప్రభావం అంతా ఇంతా కాదు.. 83 మంది ఎమ్మెల్యేలకు 30 వేల మెజార్టీ వచ్చింది అన్నారు. ముగ్గురికి 90 వేల పైన మెజార్టీ వచ్చింది.. గొడ్డలి పోటుమన రాజకీయం కాదు.. ప్రతి క్షణం కష్టపడి పని చేయడం మన విధానం.. అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణ చేశాం.. ఎస్సీలకు సామాజిక న్యాయం చేసింది.. ఇక, టీడీపీకి వెన్నెముక బీసీలు.. బీసీలకు నేను సామాజికంగా ఆర్థికంగా పెద్దపీట వేస్తాను అన్నారు. రూ. 47,756 కోట్లు కేటాయించాం.. ఎస్సీ, ఎస్టీలకు రుఫ్టాప్ సోలార్ ఏర్పాటుకు ఉచితంగా డబ్బులు ఇస్తాం.. బీసీలకు మూడు కిలోవాట్ల వరకు 98,000 సబ్సిడీ ఇస్తాం అని హామీ ఇచ్చారు. శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా చేపడతాం అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసింది టీడీపీ.. కూటమి ప్రభుత్వం రాకుండా ఉండి ఉంటే మీ భూములు గోవిందా అయ్యేవి.. ఇక, రాబోయే మహానాడు నాటికి భూ సమస్యలు లేకుండా చూస్తానని చంద్రబాబు అన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో 10 నిమిషాల్లో టెర్రరిస్టుల స్థావరాలను మన సైన్యం ధ్వంసం చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అలాగే, డ్రగ్స్, గంజాయితో యువత నిర్వీర్యమైపోయింది.. ఎవరైనా సరే గంజాయి, డ్రగ్స్ అమ్మితే వారికి అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. మా ఆడబిడ్డల జోలికి వస్తే ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండండి అన్నారు. ఇక, పోలవరం రాష్ట్రానికే ఒక వరం.. కేంద్రానికి చెప్పి పోలవరాన్ని ఒక గాడిన పెట్టాం.. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తాం.. గత పాలనలో మూడు ముక్కలు ఆట ఆడి రాజధాని లేకుండా చేశారు అని సీఎం చంద్రబాబు ఆరోపించారు.

# బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేసే కుట్రలు

## కెటిఆర్ లక్ష్యంగా నిప్పులు చెరిగిన సోదరి కవిత



హైదరాబాద్,మే29ఆంధ్ర ప్రగతి

కెసిఆర్ కుటుంబ రాజకీయం ముదరి పాకాన పడింది. రాజీకయ తుఫాన్ చెలరేగింది. తీవ్ర వాయుగుండంగా మారింది. తీరం ఎక్కడ ఎలా దాటుతుందో కానీ..అలజడి సృష్టిస్తోంది.

గాలిబుడగలా ఉన్న ఐక్యత పేలింది. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ హైజాక్ చేసి గుప్పిట్లో పెట్టుకున్న తీరుపై సోదరి కవిత బాంబు పేల్చారు. కెసిఆర్ నాయకత్వం తప్ప ఎవరి నాయకత్వాన్ని అంగీకరించేది లేదని సోదరుడు కెటిఆర్‌కు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీని ఇష్టారీతిన నడుపుతూ...బిజెపికి గొడుగు కిందకు చేరుస్తున్నారంటూ మండిపడ్డారు. వందిమాగధులతో విమర్శలు చేయిస్త ఊరుకునేది లేదని ఘాటు హెచ్చరికలు చేశారు. తనను సవాల్చేయాలనకుంటే ఉఫ్‌న ఊదేస్తానని హెచ్చరించారు. ట్విట్టర్ రాజకీయాలను సహించేది లేదని తేల్చారు. మొత్తంగా అన్న కెటిఆర్‌పై కవిత యుద్ధం ప్రకటించారు. పట్టుతప్పుతున్న పార్టీని కాపాడుకోవడమే తన లక్ష్యమని చెప్పకనే చెప్పారు. ఈ మేరకు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం కవిత మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తనకు నీతులు చెబుతోన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు.. తెలంగాణ ప్రయోజనాలపై దృష్టి పెట్టాలంటూ సూచించారు. కేసీఆర్ నీడలో పని చేస్తోన్న వారు.. తనపై ప్రతాపం చూపిస్తున్నారంటూ మండిపడ్డారు.బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని ఆమె తెలిపారు. తాను జైలులో ఉన్నప్పుడే కుట్ర మొదలైందన్నారు. ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా అని పరోక్షంగా కెటిఆర్ మండిపడ్డారు. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని తెలిపానని అన్నారు. పార్టీ సోషల్ మీడియాలో తనను టార్గెట్ చేశారని, తన లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందేనని మండిపడ్డారు. లీకు వీరులను పట్టుకోమంటే, గ్రీకువీరులు దండెత్తారని మండిపడ్డారు. తన జోలికి వస్తే బాగుండదని అంటూనే తానసలే మంచిదానిని కాదన్నారు. కేసీఆర్‌ను తామే నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారని, కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు..అని ప్రశ్నించారు. తనపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదని, ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా చేశారని ప్రశ్నించారు. తాను వాళ్లలా చిల్లర రాజకీయాలు చేయనని, హుందాగా ఉంటానని పేర్కొన్నారు. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున చేస్తున్నానని, కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కన పెట్టడం లేదని అన్నారు. బీఆర్ఎస్‌లో కేసీఆర్ ఒక్కరే నాయకుడని, పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని

అంగీకరించనని నిర్మొహ మాటంగా తేల్చేసారు. మా నాన్నకు తాను లేఖ రాస్తే తప్పేంటి? అయినా నీకు నొప్పి ఏందిరాబయ్? అంటూ ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత తన అన్న కెటిఆర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. ఇంటి ఆడబిడ్డపై ఎటు పడితే అటు మాట్లాడితే సరి కాదన్నారు. దమ్ముంటే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీపై మీ ప్రతాపం చూపించాలంటూ ఈ సందర్భంగా పార్టీ నేతలకు ఆమె సవాల్ విసిరారు. తాను అసలే మంచి దాన్ని కాదని.. తాను నోరు విప్పితే తట్టుకోలేరంటూ బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేయకుండా.. ట్విట్టర్‌లో మెసేజ్‌లు పెడితే సరిపోతాయా? అంటూ ఆమె ప్రశ్నించారు. తనను రేవంత్ రెడ్డి కోవర్ట్ అనటం కరెక్టేనా అని నిలదీశారు. పెయిడ్ ఆర్టిస్ట్‌లతో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం తనకు లేదన్నారు. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందన్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. పార్టీని బీజేపీలో కలపాలని చూస్తున్నారు. బీజేపీలో విలీనం చేయొద్దని చెప్పాను. బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై.. నేను జైల్లో ఉన్నప్పుడే అడిగితే చెప్పాను. 101 శాతం బీజేపీలో కలిపే ప్రయత్నం చేస్తున్నారు. నేను ఉంటే బీజేపీలో కలపడం కుదరదని.. అందుకే నన్ను కేసీఆర్‌కు దూరం చేయాలని చూస్తున్నారని ఎమ్మెల్సీ కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనపై, తన రాజకీయ భవిష్యత్తుపై జరుగుతున్న కుట్రలపై స్పష్టంగా మాట్లాడారు. బీఆర్ఎస్‌లోనే ఉన్న కొందరు కోవర్టులు నన్ను ఓడించేందుకు ప్రయత్నించారని, పేయిడ్ న్యూస్‌లు వేసి, లేఖల్ని లీక్ చేసి, బీజేపీలోకి బీఆర్ఎస్‌ను కలిపే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.

# రేషన్ డీలర్లూ.. నమ్మకాన్ని నిలబెట్టండి

**: మంత్రి నాదెండ్ల**

## జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ

మే29ఆంధ్ర ప్రగతి

రాష్ట్రంలో జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీని తిరిగి ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని, రేషన్ డీలర్లు ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టి, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆయన కోరారు. జూన్ 1న పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు చెప్పారు.క్షేత్రస్థాయిలో జరుగుతున్న సన్నాహాలను పరిశీలించేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం విజయవాడలో పర్యటించారు. మధురానగర్‌లోని 218వ నంబర్ రేషన్ దుకాణంలో నిర్వహించిన ట్రయల్ రన్‌ను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పౌరసరఫరాల శాఖ ఏర్పాటు చేసిన చౌకధరల దుకాణాల ఈ-పాస్, వెయింగ్ మెషీన్ల సేవా శిబిరాన్ని పౌరసరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్‌తో కలిసి మంత్రి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విజయవాడ డివిజన్ రేషన్ డీలర్లతో మంత్రి మనోహర్ మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకే రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని మళ్లీ చేపడుతున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. "గతంలో రేషన్ డీలర్లు కార్డుదారుల కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉండి సేవలు అందించారు. ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో, మనసుపెట్టి పనిచేసి కార్డుదారులకు గౌరవంగా సేవలు అందించాలి," అని మంత్రి సూచించారు.ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఆదివారాల్లో కూడా రేషన్ దుకాణాలు తెరిచి ఉంచి సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఐదో తేదీలోపే దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇంటివద్దకే సరుకులు చేరేలా డీలర్లు చొరవ చూపాలని కోరారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం ద్వారా కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ సాంకేతిక సమస్యలు తలెత్తినా, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ ఆగకుండా చూడాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రేషన్ డీలర్లు పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. రేషన్ దుకాణాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, సరైన తూకంతో సరుకులు పంపిణీ చేయాలని, ధరలు, స్టాక్ వివరాల బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. ఈ-పాస్, వెయింగ్ మెషీన్ల మరమ్మతుల కోసం ఏర్పాటు చేస్తున్న సర్వీస్ క్యాంపులను సద్వినియోగం చేసుకుని, సరుకుల పంపిణీకి సర్వసన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు.ఈ సమావేశంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఎస్‌వో ఎ.పాపారావు, ఏఎస్‌వోలు, పౌరసరఫరాల శాఖ డీటీలు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ కు భయపడి యుద్ధం ఆపారు...

(మొదటి పేజీ తరువాయి)

దేశ భద్రత విషయంలో ప్రధాని మోదీ తీరుపై పలు ప్రశ్నలు సంధించారు. గురువారం మేడ్చల్ నియోజకవర్గంలో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'జై హింద్ యాత్ర' అనంతరం నిజాంపేటలో జరిగిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి తాము పూర్తిగా సహకరించాం. యుద్ధం చేయాలంటే ధైర్యం, వెన్నెముక, సరైన యుద్ధతంత్రం ఉండాలి. కేవలం నాలుగు రోజులు యుద్ధం చేసి, మధ్యలోనే ఎందుకు ఆపేశారో ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు. యుద్ధం ప్రారంభించే ముందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం, యుద్ధాన్ని నిలిపివేసే సమయంలో ఎందుకు సంప్రదించలేదని ఆయన నిలదీశారు. "అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపించానని ప్రకటించారు. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు? ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం, మీ సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు పెడతారా?" అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.గతంలో ఇందిరా గాంధీ ప్రదర్శించిన ధైర్యాన్ని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. "భారత్ వైపు కన్నెత్తి చూస్తే కనుగుడ్లు పీకేస్తామని చైనాను ఇందిరాగాంధీ హెచ్చరించారు. నాడు యుద్ధం ఆపాలని అమెరికా అధ్యక్షుడు బెదిరించినా ఇందిరా గాంధీ లొంగలేదు. అలాంటి యుద్ధతంత్రాన్ని ప్రజలు నేటికీ గుర్తు చేసుకుంటున్నారు" అని అన్నారు. పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం చెప్పాలంటే సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే)ను స్వాధీనం చేసుకోవాలని తాము మోదీకి సూచించామని తెలిపారు. 1971 యుద్ధంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాకిస్థాన్‌ను ఓడించిందని గుర్తుచేశారు."మేం నిర్వహించిన ఈ యాత్ర ఎన్నికలు, ఓట్ల కోసం కాదు. సైనికుల ఆత్మస్థైర్యం, దేశ ఆత్మగౌరవం నిలబెట్టడం కోసం. బలూచిస్థాన్‌ను విడగొట్టి మరో దేశంగా చేయమంటే అది చేతకాదు కానీ, కాంగ్రెస్‌ను విమర్శిస్తారు. యుద్ధంలో ఎన్ని రఫేల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పాలి" అని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. పాకిస్థాన్‌ను ఓడించాలంటే ఇందిరాగాంధీ మార్గంలో నడవాలని ప్రధానికి హితవు పలికారు. దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని, ప్రధాని మోదీ కాలం చెల్లిన రూపాయి అని వ్యాఖ్యానించారు.ఈ జై హింద్ యాత్ర బాచుపల్లి వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి కేజీఆర్ కన్వెన్షన్ వరకు సాగింది. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడించినా, 14 రోజుల్లోనే మల్కాజ్‌గిరి ప్రజలు ఎంపీగా గెలిపించారని, ఆ తర్వాత తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ప్రజల ముందుకొచ్చానని రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

## తల్లుల కన్నీటికి
# బదులు తీర్చుకున్నాం

(మొదటి పేజీ తరువాయి)

అయితే, భారతీయులంతా ఐక్యంగా నిలిచి వారి కుట్రలను తిప్పికొట్టారని, పాక్ వైమానిక స్థావరాలను కూడా ధ్వంసం చేశామని గుర్తు చేశారు.సిక్కిం రాష్ట్ర 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ వర్చువల్ పద్ధతిలో ప్రసంగించారు. వాస్తవానికి ఆయన సిక్కింలో నేరుగా పర్యటించాల్సి ఉన్నప్పటికీ, వాతావరణం అనుకూలించకపోవడంతో ఈ పర్యటన రద్దయింది. దీంతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిక్కిం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, ఈశాన్య రాష్ట్రాల సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. సిక్కింను ప్రపంచ పర్యాటక చిత్రపటంలో ఒక ముఖ్యమైన గమ్యస్థానంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. "సిక్కింను కేవలం భారతదేశానికే కాకుండా, యావత్ ప్రపంచానికి ఒక హరిత ఆదర్శ రాష్ట్రంగా (గ్రీన్ మోడల్ స్టేట్) అభివృద్ధి చేద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు.వికసిత్ భారత్ నిర్మాణం గురించి ప్రస్తావిస్తూ, పేదలు, రైతులు, మహిళలు, యువత అనే నాలుగు బలమైన మూలస్తంభాలపై ఇది రూపుదిద్దుకుంటోందని ప్రధాని వివరించారు. సిక్కిం రైతులు వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు. ఇది రాష్ట్రంలోని యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిక్కిం ప్రజలకు ఆయన రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మీ రెడ్ బుక్ బెదిరింపులు భయపడేది లేదు

కడప, **మే 29ఆంధ్ర ప్రగతి :** చంద్రబాబు పదహారేళ్ళ పాలనలో ఒక్క మెడికల్ కాలేజీ తెచ్చారా అని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు. మీ హయంలోనే ఫ్యాక్షన్ క్రియేట్ చేశారు.. రాయలసీమలో వైఎస్ఆర్ ఫ్యాక్షన్ అరికట్టేందుకు కొత్త నేతలను తీసుకు వచ్చారు.. మీ దుష్ట శక్తుల సాయంతో జగన్ ను ఓడించినంత మాత్రాన మీరు సాధించింది ఏమీ లేదన్నారు. ప్రజలకు మంచి చేయటం అంటే వైఎస్సార్, ఎన్టీఆర్ లాంటి నేతలు గుర్తుకు రావాలి.. కడపలో మహానాడు అనగానే జిల్లాకు ఉన్న పేరును కూడా మార్చిన చంద్రబాబు.. మీకు బుద్ధి చెప్పే రోజు వస్తుంది.. మీరు కడపలో సక్సెస్ అవ్వాలంటే మీరు ఇచ్చిన హామీలు అమలు చేస్తేనే అవుతారు.. మీ హామీలు అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేయటం తప్ప మీరు చేసేదేమీ లేదు.. జగన్ ప్రజానాయకుడు.. ఆయన ఎక్కడకు వెళ్ళినా తండోపతండాలుగా జనం వస్తారు.. ఫైనల్ గా కడప మహానాడు ఫెయిల్.. మీ రెడ్ బుక్ చూసి ఎవరూ భయపడటం లేదు అని గడికొట శ్రీకాంత్ రెడ్డి వెల్లడించారు. కడప నేతలు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి.. కడప జిల్లా సహా రాష్ట్రానికి ఎవరి హయాంలో మంచి జరిగిందో ఆలోచన చేయాలి అన్నారు. వ్యవసాయం దండగ అని పుస్తకంలో రాసుకున్నది ఎవరు.. పోలవరాన్ని ఈ దశకు తెచ్చిందెవరు.. శ్రీశైలం ప్రాజెక్టుకు నీరు నిలుపుకునే ఆలోచన చేయరు.. ఏపీలో జలయజ్ఞం కింద వైఎస్సార్ ఎన్ని ప్రాజెక్టులు తెచ్చారో అందరికీ తెలుసు.. ఈ ఏడాదిలో ఎన్ని రాజకీయ హత్యలు జరిగాయని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, మేలు చేయాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబే వైసీపీ వాళ్లకు పనులు చేయొద్దు టీ-డీపీ వాళ్ళకే పనులు చేయాలని పిలుపు ఇచ్చారు అని గడికొట శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. వైసీపీ వాళ్లను ఆఫీస్ కి రావొద్దంటారా.. వైసీపీ వాళ్లంటే ఏమనుకుంటారు.. ఇవాళ నరేంద్ర మోడీని పొగుడుతున్న చంద్రబాబు ఐదేళ్ల క్రితం ఆయనను ఎలా తిట్టారో అందరూ చూశారు.. అంత ధైర్యం ఉంటే ఒంటరిగా పోటీ- చేయటానికి ఎందుకు భయపడ్డారు అని అడిగారు. ఎన్టీఆర్, చంద్రబాబును పొగిడినట్లు- ఏఐ వీడియోలు తయారు చేయించి చూపిస్తున్నారు.. అదే ఎన్టీఆర్ చనిపోయే ముందు చంద్రబాబు గురించి మాట్లాడిన మాటలు కూడా వేయాలి కదా అన్నారు. మీరు రాష్ట్రానికి ఏ ప్రాంతానికి మేలు చేశారు.. మీ పేరు చెబితే గుర్తుకు వచ్చే ఒక్క పథకం గురించి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఇక, మాట్లాడితే నేను హైదరాబాద్ నిర్మించా అంటారు.. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని వైసీపీ నేత గడికొట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి.. వైసీపీ కోవర్టులు టీడీపీలోకి వెళ్ళి హత్యలు చేస్తున్నారు అంటున్నారు.. ఇంతకన్నా దుర్మార్గం ఉంటుందా..అని ప్రశ్నించారు.

# మహానాడుతో రాష్ట్రానికి ఒరిగింది శూన్యం..!

**ఆంధ్ర ప్రభ నంద్యాల జిల్లా మే 29:**
కడపలో టీడీపీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహిస్తున్న మహా నాడుతో రాష్ట్రానికి ఒరిగింది శూన్యం.. కేవలం గతప్రభుత్వాన్ని విమర్శించడం, చంద్రబాబుని పొగుడుకోవడంతోనే రెండురోజులు సరిపెట్టారు. జనం లేక "మాయనాడు" వెలవెలబోయింది. వైయస్ఆర్ విగ్రహాల చుట్టూ పచ్చ జెండాలు, తోరణాలు కట్టారు. అభ్యంతరకర రీతిలో వైయస్ విగ్రహాల చుట్టు జెండాలు కట్టి ప్రజల మనోభావాలు దెబ్బతీశారు. కడప ప్రాంత ప్రజల ఎమోషన్ "వైయస్ఆర్". వైయస్ విగ్రహాలకు టీడీపీ తోరణాలు కట్టడం సభ్యత కాదు.

కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదని టీడీపీ చెబుతోంది. పోలీసులను అడ్డం పెట్టుకొని కక్ష సాధింపులకు పాల్పడుతూ.. దద్దమ్మ రాజకీయం చేస్తున్నారు. మేం కక్ష సాధింపు రాజకీయం చేసి ఉంటే మీ పరిస్థితి వేరే విధంగా ఉండేది. మాకు తగిలిన దెబ్బ మరిచిపోం. వైయస్ఆర్‌ను అగౌర పరుస్తున్నారు. టీడీపీ కవ్వింపు చర్యలకు దూరంగా ఉండాలని మా కార్యకర్తలకు తెలిపాం. మేము



ఎన్టీఆర్‌ను అగౌరవ పరచలేదు. చేసిన తప్పులు ఇప్పటికైనా తెలుసుకోండి.

అమలు చేయలేని హామీలతో ప్రజలను నమ్మించి ఓట్లు దండుకొని, పథకాలు ఎగ్గొట్టి పండుగ చేసుకుంటున్నారు. ప్రజలకు చేసిన మోసాలకు చివరకు వరుణుడు కూడా ఆగ్రహించారు. ఎన్నికలకు ముందు ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయి? అన్ని రంగాల్లో గత ప్రభుత్వం యువతకు అందించిన ఉద్యోగాలు పీకేసి, గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించుకుంటూ ఏ ముఖం పెట్టుకొని మహానాడు నిర్వహిస్తున్నారు?

జనాలు రాకపోవడంతో డ్వాక్రా సంఘాలు, గ్రామాల్లోని ప్రజలను మహానాడుకు రాకుంటే పథకాలు రావంటూ కొందరు అధికా రులు బలవంతంగా మూడోరోజుకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. మహిళలు, యువతులు మాయమవుతున్నా పవన్ కళ్యాణ్ పట్టించుకోలేదు.. ఒక్కమాట కూడా మాట్లాడలేదు.

వైఎస్ జగన్ హయాంలో ప్రజలకు అన్ని పథకాలు అందించారు. కరోనా కష్టకాలం ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలకు కేటాయించిన నిధులు, ఇప్పుడు చంద్రబాబుకేటాయించిన నిధుల గురించి ప్రజలు గమనించాలి. వైయస్ జగన్ పరిపాలన విలువ ఇప్పుడు ప్రజలకు తెలుస్తోంది.

## శ్రీశైల జలాశయానికి కొనసాగుతున్న వరద



**శ్రీశైలం,మే29ఆంధ్ర ప్రభ**
శ్రీశైలం జలాశయంకి కొనసాగుతున్న వరద .ఎగువ పరివాహక ప్రాంతాలు అయినటువంటి జూరాల సుంకేసుల నుండి 86,379 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరడంతో జలాశయం ఈ సీజన్లో మొదటి సారి గా .శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం వచ్చి చేరుతోంది.జలాశయానికి ప్రస్తుతం ఇన్ ఫ్లో 86,379 ఉండగా ఎడమ కుడి జల విద్యుత్ ఇంకా మొదలవ్వలేదు అయితే శ్రీశైలం జలాశయం పూర్తిస్దాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 817.70 అడుగులగా ఉంది అలానే జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం 39.1450 టీఎంసీలుగా ఉంది.

## యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్ అరెస్ట్

### చెన్నైలో అదుపులోకి తీసుకున్న ఎన్ఐఏ అధికారులు



**హైదరాబాద్,మే29ఆంధ్ర ప్రభ** యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్‌ను ఎన్ఐఏ అధికారులు అరెస్ట్ చేశారు. చెన్నై విమానాశ్రయంలో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవలే సన్నీ యాదవ్ బైక్‌పై పాకిస్థాన్ వెళ్లి వచ్చాడు. దీంతో పాకిస్థాన్ పర్యటనకు సంబంధించిన వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. పాకిస్థాన్‌లో ఎవరితోనైనా సంబంధాలు కలిగి ఉన్నాడా? ఎలాంటి గూఢచర్యం చేశాడన్న విషయాలపై ఆరా తీస్తున్నారు.ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్‌కు గూఢచర్యం చేసిన జ్యోతి మల్హోత్రాతో సహా పలువురిని జాతీయ దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. జ్యోతి మల్హోత్రా.. పాకిస్థాన్ అధికారులతో చాలా క్లోజ్‌గా తిరిగింది. పాకిస్థాన్ ఐఎస్ఐతో కూడా మంచి సంబంధాలు ఉన్నట్లు-గా గుర్తించారు. ఇక జ్యోతి మల్హోత్రాకు సంబంధించిన యూట్యూబ్‌లో పాకిస్థాన్‌కు సంబంధించిన అనేక వీడియోలు ఉన్నాయి. ఆమె పాకిస్థాన్‌కు మూడు సార్లు వెళ్లి వచ్చింది. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్ర దాడికి ముందు కూడా జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్‌కు వెళ్లినట్లు-గా గుర్తించినట్లు- సమాచారం. పహల్గామ్‌కు సంబంధించిన వీడియోలను జ్యోతి మల్హోత్రా.. పాక్ అధికారులకు చేరవేసినట్లు-అనుమానించారు. ప్రస్తుతం ఆమె హర్యానా జైల్లో ఉంది. 9 రోజుల పాటు- ఆమెను దర్యాప్తు అధికారులు ప్రశ్నించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాదులు 26 మందిని హతమార్చారు. అనంతరం భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలు నిలిపేసింది. పాక్ వీసాలను రద్దు చేసింది. అటారీ సరిహద్దును మూసేసింది. అనంతరం మే 7న భారత్.. పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ ఘటనలో 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు కూడా ధ్వంసమయ్యాయి.

# తండ్రులు దేవుళ్ళే..అన్నలే..?

**ఆంధ్ర ప్రభ అమరావతి మే 29:**
రాజకీయాలకు బంధాలు, బంధుత్వాలు ఉండవని మరోసారి రుజువయ్యింది. తండ్రి చాటు బిడ్డలుగా రాజకీయంలోకి అడుగు పెట్టి ఇప్పుడు ఆ తండ్రినే కడుగుతున్న 'ముత్యం' ఒక వైపు ఉంటే, అన్న వదిలిన బాణంగా రాజకీయ అరంగేట్రం చేసి ఆ అన్ననే గుచ్చుతున్న 'బాణం' మరో వైపు చూస్తున్నాం.

అయితే ఇక్కడ రెండు తెలుగుల రాష్ట్ర రాజకీయాలలో కేసీఆర్ కుమార్తె కవిత, వైఎస్ఆర్ ముద్దుల కూతురు షర్మిల ఇద్దరు ఒకే రైలు మీద ప్రయాణిస్తున్నారు అనిపిస్తుంది. కానీ ఇక్కడ ఇద్దరు ప్రయాణించేది ఒకే రైలు అయినప్పటికీ పట్టాలు మాత్రం వేరు వేరే.

నేడు మీడియా ముందుకొచ్చిన కవిత తన తండ్రి కేసీఆర్ పై తన అన్న కేటీఆర్ పై తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు. అలాగే ఈ సుదీర్ఘ ప్రెస్ మీట్ లో కవిత చేసిన రెండు ప్రకటనలు కవిత భవిష్యత్ రాజకీయ విధానాన్ని చెప్పకనే చెప్పింది.

-నేను కేసీఆర్ నాయకత్వంలో మాత్రమే పని చేస్తాను, మరెవరిని నా నాయకుడిగా అంగీకరించాను.ఈ రెండు రాజకీయ ప్రకటనలను పరిశీలిస్తే కవిత బిఆర్ఎస్ భవిష్యత్ నాయకత్వాన్ని నేరుగా టార్గెట్ చేస్తుందని స్పష్టంగా తెలుస్తుంది. పార్టీలో కేసీఆర్ తరువాత స్థానం కేటీఆర్ దే అనేది పార్టీ ఆవిర్భావ వేడుకలో కేసీఆర్ అనధికారికంగా ప్రకటించేసారు.బిఆర్ఎస్ 25 వసంతాల వేడుక సందర్భంగా పార్టీ ఏర్పాటు చేసిన అన్ని ఫ్లెక్సీలలో కేసీఆర్ కు సమానంగా కేటీఆర్ కు స్థానం కల్పించారు. దీనికి తోడు కేసీఆర్ కుమార్తె గా కవిత కు ఒక్క ఫ్లెక్సీ లో కూడా చోటు కల్పించలేదు. ఇదే కవితకు బిఆర్ఎస్ లో అభద్రతా భావాన్ని



తీసుకువచ్చి ఉండవచ్చు. బిఆర్ఎస్ లో చీలిక తప్పదు, దానికి కారణం హరీష్ రావు అవుతారు అంటూ ఎప్పటి నుంచో తెలంగాణ రాజకీయాలలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. కానీ ఇప్పుడా చీలికకు కేసీఆర్ కుమార్తె కవిత కారణం అవ్వబోతున్నారా అనేలా నానాటికి పరిస్థితులు కేసీఆర్ చెయ్యి దాటి పోతున్నాయి.

అయితే ఇక్కడ కవిత కేసీఆర్ నాయకత్వాన్ని తప్ప మరెవరి నాయకత్వాన్ని అంగీకరించను అంటూ బాహాటంగానే చెప్పడంతో, కేసీఆర్ దేవుడే కానీ ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయి అంటూ చెప్పిన మాటలో ఆ దెయ్యం మరెవరో కాదు అన్న కేటీఆరే నా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

అయితే ఇక్కడ కవిత తన తండ్రిని దేవుడిగా అభివర్ణిస్తూ కేసీఆర్ మద్దతుదారుల అభిమానాన్ని, కేసీఆర్ మద్దతును ఆశిస్తున్నారు. అలాగే ఇటు షర్మిల కూడా తన తండ్రి రాజకీయాన్ని కీర్తిస్తూనే తన అన్న జగన్ ను టార్గెట్ చేస్తూ ఉంటారు. కానీ ఇక్కడ ఈ ఇద్దరి వాదనలు ఒకేలా కనిపించినప్పటికీ పరిస్థితులు మాత్రం పూర్తి భిన్నమయినవి.

ఇక్కడ షర్మిల తండ్రి వైఎస్ఆర్ ప్రాణాలతో లేరు, కాబట్టి సజీవంగా లేని వారి పై రాజకీయ విమర్శలు చేస్తూ రాజకీయం చెయ్యడానికి ఎవరు ముందుకు రారు. ప్రత్యర్థి పార్టీల నేతలు సైతం మరణించిన వారి పై రాజకీయాలు చేస్తూ తమ గౌరవాన్ని తగ్గించుకోరు. వైస్సార్ జిల్లా పేరును వైస్సార్ కడప జిల్లాగా మారుస్తూ వైస్సార్ కు తగిన గౌరవం ఇచ్చి ఇందుకు సరైన నిర్వచనం ఇచ్చారు సీఎం బాబు. కానీ ఇక్కడ కవిత విషయంలో కేసీఆర్ రాజకీయాలలో యాక్టీవ్ గానే ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ లో ప్రతిపక్ష నాయకుడి హోదాలో కేసీఆర్ రాజకీయ ప్రస్థానం సాగుతుంది. అయితే కేసీఆర్ ఫామ్ హౌస్ ఉంటున్నప్పటికీ పార్టీ అధినేతగా అంతిమ నిర్ణయం ఆయనదే అవుతుంది.

కాబట్టి కేసీఆర్ కు కవితా.? కేటీఆర్.? అనే ప్రశ్న ఉత్పన్నమయితే అందుకు కేసీఆర్ తన చర్యలతో బదులు చెపుతారు. కానీ షర్మిల విషయానికి వస్తే వైస్ రాజశేఖర్ రెడ్డి మరణించడంతో ఆమె రాజకీయ ఎదుగుదలకు తల్లి విజయలక్ష్మి సాయమందించారు. కానీ ఇక్కడ కవితకు ఆ అవకాశం లేదనే చెప్పాలి. ఇలా ఈ ఇద్దరు కూడా ఒకే గూటి పక్షులు మాదిరి కనిపించినా రెండు వేరు వేరు జాతులు గానే పరిగణించాలి.ఈ ఇద్దరి కథలో కవితకు, షర్మిలకు తండ్రి దేవుడే%ొ%అన్న రాక్షసుడే%ొ%అలాగే అటు కేటీఆర్, జగన్ దృష్టిలో చెల్లెల్లు కవిత, షర్మిల వీరిద్దరూ వెన్నుపోటుదారులుగానే మిగులుతారు. రాజకీయంలో అవకాశం, అదృష్టంతో పాటుగా రాజకీయ కుట్రలు కూడా తప్పదనేది ఈ సంఘటనలతో రుజువవుతోంది.

# కడప మహానాడు సూపర్ సక్సెస్..

# టీడీపీ శ్రేణుల్లో ఫుల్ జోష్..!



**ఆంధ్ర ప్రభ కడప మే 29:**
పార్టీ పెట్టిన తర్వాత తొలిసారి కడప నగరంలో నిర్వహించిన మహానాడు సూపర్ సక్సెస్ అని తెలుగు తమ్ముళ్లు అంటున్నారు. రాష్ట్ర విభజన తర్వాత జరిగిన మహానాడులతో పోలిస్తే కడప మహానాడు బెస్ట్ అంటున్నారు వారు. కడపలో మహానాడు ఎనౌన్స్ చేసినప్పటి నుంచి చాలా వ్యూహాత్మకంగా వ్యవహరించిన తెలుగుదేశం అధిష్టానం కొన్ని కీలకమైన మార్పులను ఈసారి తీసుకొచ్చింది. దానికి తోడు వాతావరణ పరిస్థితులు కూడా కలిసి రావడంతో మహానాడు కారణం అంటున్నారు ఆర్గనైజర్స్. వివరంగా చూస్తే కొన్ని ముఖ్యమైన కారణాలు కనిపిస్తాయి.

### -1) ఊకదంపుడు ప్రసంగాలకు చెక్.

సాధారణంగా మహానాడు అంటేనే నేతల ప్రసంగాలతో నిండిపోతుంది. అధినేత దృష్టిలో పడాలని ప్రతీ నాయకుడూ వారిని పొగడ్తలతో ముంచుతూ ఊకదంపుడు ప్రసంగాలు చేస్తూ ఉంటారు. ఈసారి ఆర్గనైజర్స్ అలాంటి వాటికి చెక్ పెట్టారు. అధినేత చంద్రబాబు సహా వక్తలందరూ మహానాడు ఎజెండాకు మాత్రమే కట్టుబడి ఉన్నారు. మితిమీరిన పొగడ్తలు లేకుండా వారి ప్రసంగాలు సాగాయి.

### -2) నిర్వహణలో అడుగడుగునా కనిపించిన యువరక్తం.

ఈసారి మహానాడు ఆర్గనైజింగ్ కమిటీల్లో ప్రధాన పాత్ర వహించింది ఎక్కువ శాతం యువకులే. ముఖ్యంగా లోకేష్ టీం ఈసారి ఆర్గనైజింగ్ బాధ్యతలు వహించింది. కడపలో తొలిసారి జరుగుతున్న మహానాడు కావడంతో ఎలాగైనా దీన్ని సక్సెస్ చేసేలా ఎక్కడా సమన్వయ లోపాలు లేకుండా జాగ్రత్త వహించారు. ఎక్కడికక్కడ వాలంటీర్లకు బాధ్యతలు అప్పజెప్తూ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పెద్ద సంఖ్యలో వచ్చిన టిడిపి కార్యకర్తలకు ఇబ్బంది లేకుండా చూసుకున్నారు. దీనికోసం సాంకేతిక సహాయం ఎక్కువగా వాడుకున్నారు.

### -3) టెక్నాలజీని బలంగా వాడుకున్న టీడీపీ.

ఈసారి మహానాడులో టెక్నాలజీని బలంగా వాడుకున్నారు ఆర్గనైజర్స్. ఎంతెలా అంటే సంప్రదాయబద్దంగా ఎప్పుడూ ఏర్పాటు చేసే సీనియర్ ఎన్టీఆర్ ఫోటో గ్యాలరీ కూడా డిజిటల్ రూపంలో నిర్వహించారు. వాకీ టాకీలు డ్రోన్ల సాయంతో ఎక్కడ ఎవరికి ఇబ్బంది అనిపించినా వెంటనే అడ్రస్ చేస్తూ మూడు రోజుల పసుపు పండుగ సజావుగా సాగేలా జాగ్రత్తలు తీసుకున్నారు.

### -4) ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా జాగ్రత్తలు.

ఇంతకుముందు జరిగిన వైజాగ్, రాజమండ్రి, విజయవాడ, ఒంగోలు మహానాడుల్లో ప్రధానంగా కనిపించిన సమస్య ట్రాఫిక్.అవన్నీ టౌన్‌కి దగ్గర్లోనో సిటీ మధ్యనో జరగడంతో సాధారణ ప్రజలు ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొనే వారు. కానీ కడపలో మాత్రం ఆ సమస్య ఎదురు కాలేదు. టౌన్‌కి ఏడు కిలోమీటర్ల దూరంలోని ఒక లూప్ లైన్‌లో మహానాడు ఏర్పాటు చేయడం వల్ల కడప ప్రజలు ఈ మూడు రోజులు ట్రాఫిక్ సమస్య వల్ల ఇబ్బందులు పడలేదు. ఈ మహానాడు ప్రత్యేకతల్లో ఇదొకటిగా చెప్పుకోవచ్చు.

### -5) అడుగడుగునా రాయలసీమకు ప్రాధాన్యం.

ఈ మహానాడులో కడప, రాయలసీమ అభివృద్ధికి పెద్దపేట వేసేలా నేతల ప్రసంగాలు సాగాయి. కడప స్టీల్ ప్లాంట్ పనులు మరో 10 రోజుల్లో మొదలుపెడతామని చంద్రబాబు స్వయంగా హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పోలవరం బనకచర్ల నదుల అనుసంధానంపై మరోసారి భరోసా ఇచ్చారు. అంతేకాదు మహానాడు సంప్రదాయానికి వ్యతిరేకంగా భోజనాల్లో రాయలసీమ ప్రజల కోసం నాన్ వెజ్ ను చేర్చారు.

### -6) కలిసి వచ్చిన వాతావరణం

ఈసారి మహానాడు ఇంత సక్సెస్ కావడానికి ప్రధానమైన కారణం వాతావరణం. ఎన్టీఆర్ జన్మదినం మే 28 సందర్భంగా జరిగే మహానాడు ఎప్పుడూ వేసవి తాపానికి గురవుతూనే ఉంటుంది. రాజమండ్రి విజయవాడ ఒంగోలులో జరిగిన మహానాడు సమయంలో ఎండ వల్ల అందరూ తీవ్ర ఇబ్బందులు పాలయ్యారు. కానీ విచిత్రంగా ఈసారి కడప మహానాడుకు వాతావరణం పూర్తిగా అనుకూలించింది. 26వ తారీఖున వర్షం కురిసి నిర్వాహకులను భయపెట్టినా తర్వాత మూడు రోజులు ఆహ్లాదకర వాతావరణమే ఉండడంతో టిడిపి కార్యకర్తలు అందరూ చక్కటి వాతావరణంలో గడిపారు. వరుస స్పీచ్‌లు వినబడుతున్నా సభ ప్రాంగణం వదిలి ఎవరూ బయటికి వెళ్లలేదు. దానితో చివరి రోజున సభకు టిడిపి నేతలు ఊహించిన దానికంటే ఎక్కువ మంది పసుపు తమ్ముళు బహిరంగ సభకు హాజరై మహానాడు ను సూపర్ సక్సెస్ చేశారని పార్టీ అధినాయకత్వం సంతృప్తి గా ఉంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ముస్లింలకు తీరని అన్యాయం

**-ఎస్ టి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో వక్ఫ్ అవగాహన సదస్సు మరియు ఓల్డ్ టౌన్ కార్యకర్తల సమావేశం.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 29:** ఎస్ డి పి ఐ పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ ఆధ్వర్యంలో వక్ఫ్ సంబందిత విషయాలపై అవగాహన పెంచే లక్ష్యంతో ప్రత్యేకంగా ఓల్డ్ టౌన్ నాయకులతో ఒక అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, వినియోగంపై వివరమైన చర్చలు జరిగాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్ టి పి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గని పాల్గొని వక్ఫ్ ఆస్తుల ప్రాముఖ్యత, వాటి సరైన నిర్వహణ అవసరం గురించి ప్రసంగించారు. వక్ఫ్ సవరణ చట్టం వల్ల జరిగే దుష్ప్రయోజనాలను నాయకులకు, కార్యకర్తలకు వివరించారు. అదేవిధంగా వక్ఫ్ సవరణ చట్టాన్ని అడ్డం పెట్టుకొని బిజెపి ముస్లింలపై చేయబోయే అరాచకాలను వివరించారు. ఎస్ డి పి ఐరాష్ట్ర కమిటీ నాయకులు హుస్సేన్ పీరా మాట్లాడుతూ, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కలసి కృషి చేయాలని, వాటిని సమాజ హితానికి ఉపయోగించాలనే దిశగా చైతన్య వేదికలు ఏర్పాటుచేయాలని తెలిపారు.సదస్సు అనంతరం కార్యకర్తల సమావేశం జరగ్గా, పార్టీ అభివృద్ధి, సభ్యత్వ కార్యక్రమాలు, స్థానిక సమస్యల పరిష్కారంపై చర్చించారు.ఈ కార్యక్రమంలో లో అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మజీద్ ఖాన్ గారు,కమిటీ సభ్యులు నూరుల్లా,అబూబక్కర్, జబెర్ పాల్గొన్నారు.

# మహానాడులో హిందూ, ముస్లిం ఐక్యత ఊసే లేదు.

**-చంద్రబాబు, లోకేష్ మాటలు ప్రజలను మోసం చేసేవిలా ఉన్నాయి.ఎ-సెకి ఒప్పంధాలను రద్దు చేయాలి.**
**-నరేంద్ర మోడీ భజనకే చంద్రబాబు మహానాడు.. -సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పెనుమల్లి మధు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 29:**
మహానాడులో హిందూ ముస్లిం ల మత సామరస్యం గురించి గానీ, మత వైశ్యమ్యుల గురించి మాట్లాడక పోవడం దృరదృష్టకరమని సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పెనుమల్లి మధు అన్నారు. గురువారం నంద్యాల జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన సిపిఎం జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్ చేసుకున్న సెకి ఒప్పందాన్ని రద్దు చేస్తానని చెప్పిన చంద్రబాబు నాయుడు మాట మార్చారని, ఒప్పందాన్ని 20 ఏళ్ల పాటు కొనసాగిస్తామని చెప్పడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. మహానాడు లో చంద్రబాబు నాయుడు మాట్లాడిన తీరు చూస్తే రాబోయో కాలంలో ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గం చూపులేదన్నారు.1.20 పైసలుకు ఇచ్చే విద్యుత్ ను రూ.4.60లకు కొనాలని చెప్పడం చూస్తే ఆదానికి దోచి పెట్టడానికే నని మధు ఆరోపించారు. రాబోయో




కాలంలో ప్రజలపైన విపరీతంగా కరెంట్ బిల్లులు వేస్తున్నారని మధు పేర్కొన్నారు. 1.50 లక్షలు డిస్కం లపై అప్పులున్నాయని ఇవి ఎవ్వరి కోసం చేశారని ఆయన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.నరేంద్ర మోడీని పొగడటానికే మహానాడును పెట్టుకున్నట్లు ఉందని, పాకిస్థాన్ పై చేసిన యుద్ధంలో మనం సాధించింది ఏమిలేదన్నారు. పాకిస్థాన్ అభిమానులు దేశంలో ఉన్నారని ముస్లిం లందరు పాకిస్థాన్ కు వెళ్లాలని చెప్పడం రెండు వర్గాలను రెచ్చగొట్టాడమేనన్నారు.గత నెలలో రాష్టానికి వచ్చిన మోడీ రాష్టానికి ఏమి ఇవ్వలేదని ఆరోపించారు. టీడీపీ మహానాడు ను చూస్తే జగన్ మోహన్ రెడ్డి విధానాలనే అమలు చేయబోతున్నట్లు స్పష్టమౌతుందన్నారు.
ఉగ్రవాదులను పట్టుకోవడంలో మోడీ ప్రభుత్వం వైపల్యం.పహాల్గంలో దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకోవడంలో ప్రధాని మోడీ ప్రభుత్వం వైపల్యం చెందిందని సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి. మధు ఆరోపించారు. ట్రంప్ వ్యాపార టారీఫ్ కు తలోగ్గి కాల్పుల విరమణ చేశారని ట్రంప్ కు మోడీ దాసోహం అంటున్నాడని ఆయన మోదీపై విమర్శలు కురిపించారు. ఆపరేషన్ సింధూర్ కు యావత్ దేశ ప్రజలు మద్దత్తు తెలిపితే మోడీ మాత్రం అమెరికా కు తల్లోగ్గాడని యుద్ధంలో ఏమి సాధించలేక పోయారని ఆయన అన్నారు. మన దేశం అంతరంగిక విషయాల్లో ట్రంప్ జోక్యాన్ని నిలువరించడంలో మోడీ విఫలం అయ్యారన్నారు. విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, ఏ నాగరాజు టి రామచంద్రుడు, పుల్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రసాయన ఎరువులు అధికంగా వాడవద్దు

**-పాడి పంటలు మరింత మెరుగుపడాలి. -డ్రోన్స్ సాంకేతికతను వినియోగించుకోండి. -కలెక్టర్ రాజకుమారి గణియా..**

**ఆంధ్ర ప్రగతి మహానంది, మే 29:** రసాయన ఎరువులు అధికంగా వాడవద్దని, పాడి పంటలు మరింత మెరుగుపడాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని రామాలయం నందు వికసిత కృషి సంకల్ప అభినయ్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు శాస్త్రీయ సలహాలు పాటించి పెట్టుబడి ఖర్చు తగ్గించుకొని, వ్యవసాయం లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు.రసాయన ఎరువులు వాడడం వల్ల భాస్వరం భూమి లోపలి పొరల్లో నిల్వ ఉండి నేల గట్టిగా మారి పంటలకు నష్టం కలిగిస్తుందన్నారు.ప్రతి మొక్కకు నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులతో పాటు సూక్ష్మ పోషకాలు కూడా అవసరం అన్నారు.రైతులు అవగాహన లోపంతో కొన్ని రకాల కాంప్లెక్స్ ఎరువుల్లో ఉందని పోషకాలను అదనంగా చేర్చి వాడాల్సిన విషయం తెలియదన్నారు. వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ, సకాలంలో పంటకు అవసరమైన రసాయనాలు అందజేయడానికి డ్రోన్స్ ఎంతో గాను ఉపయోగపడతాయని వాటిని రైతులు వ్యవసాయానికి వినియోగించుకోవాలన్నారు. నంద్యాల జిల్లాలో ఇప్పటివరకు 40 గ్రూపుల రైతులకు డ్రోన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. రైతు ఒక ఎకరా పిచికారీ చేయడానికి 3 నుంచి 4 గంటల సమయం పడితే డ్రోన్స్ ద్వారా ఒక ఎకరాకి కేవలం పది నిమిషాల్లో పిచికారీ పూర్తి చేసే అవకాశం



ఉంటుందన్నారు. డ్రోన్స్ కొనుగోలుకు బ్యాంకుల ద్వారా 80 శాతం వరకు రుణాలు అందజేస్తోందన్నారు. డ్రోన్స్ కొనుగోలు చేసిన గ్రూపుకు అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.మహానంది మండలంలో రైతు తలసరి ఆదాయం మూడు లక్షల అరవై వేల వరకు ఉందని, ఆ దిశగా అన్ని మండలాలు అభివృద్ధి చెందాలన్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్త, డాక్టర్ సూగన్న,కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. జి. ధనలక్ష్మి, రమణయ్య లు మాట్లాడుతూ.. ఖరీఫ్ ముందు చేపట్టాల్సిన సన్నద్ధత కార్యక్రమాలు, భూసారా ఆధారిత ఎరువుల యాజమాన్యం, ప్రస్తుతం పంటల్లో వేయాల్సిన ఎరువుల మోతాదును వివరించారు. మొక్కజొన్న, కంది, వరి, సోయాబీన్, పంటల్లో సస్యరక్షణ చర్యలైన విత్తన శుద్ధి, తెగుళ్ళు, పురుగు మందుల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు.అలాగే వ్యవసాయ శాఖ అందిస్తున్న ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఉద్యాన పంటల్లో అధిక దిగుబడులు పొందాలంటే మేలైన రకాల ఎంపిక అవసరం అన్నారు. ప్రస్తుతం చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ, జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు, ఐ సి ఏ ఆర్ శాస్త్రవెత్త డా. సూగన్న, కేవీకే శాస్త్రవెత్త రమణయ్య, , పీ డి ఆత్మ రత్నకుమార్, నంద్యాల ఏ డి ఏ రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్స్ సాంకేతికతను పెద్ద ఎత్తున వినియోగించుకోండి.

**-జిల్లా స్థూల దేశీయోత్పత్తి పెంచేలా చూడాలి. --జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 29:**

వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ మంచి దిగుబడి ఫలాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రైతులకు సూచించారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో నిర్వహించిన వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ సకాలంలో పంటకు అవసరమైన రసాయనాలు అందజేయడానికి డ్రోన్స్ ఎంతగానో ఉపయోగపడతాయని వాటిని రైతులు పెద్ద ఎత్తున వ్యవసాయానికి వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 40 రైతు గ్రూపులకు డ్రోన్స్ అందివ్వడం జరిగిందన్నారు. రైతు ఒక ఎకరా పిచికారీ చేయడానికి 3 నుంచి 4 గంటల సమయం పడితే డ్రోన్స్ ద్వారా ఒక ఎకరాకి కేవలం పది నిమిషాల్లో పిచికారీ పూర్తి చేసే అవకాశం ఉంటుందన్నారు. డ్రోన్స్ కొనుగోలుకు బ్యాంకుల ద్వారా 80 శాతం వరకు రుణాలు అందజేస్తోందన్నారు. డ్రోన్స్ కొనుగోలు చేసిన గ్రూపుకు అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో రైతు తలసరి ఆదాయాన్ని రూ.2.35 లక్షలకు పెంచేలా జిల్లాలో ఉన్న వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2029 నాటికి ప్రతి రైతు తలసరి ఆదాయం మూడు లక్షల వరకు పెంచేలా కూడా ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు. జిల్లాలో 42 శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి ఉందని, అందులో ఎక్కువ శాతం మహానంది మండలం నుండే స్థూల దేశీయోత్పత్తి అధికంగా పెరిగే అవకాశం ఉందన్నారు. మహానంది మండలంలో రైతు తలసరి ఆదాయం రూ.3.60 లక్షల వరకు ఉందని ఆ దిశగా అన్ని మండలాలు అభివృద్ధి చెందాలన్నారు. పంటలకు మోతాదుకు మించి రసాయనాలు, అధిక శాతం నీరు పంటలకు ఇవ్వడం ద్వారా భూసాంద్రత, కార్బన్ కంటెంట్, సూక్ష్మ పోషకాలు తగ్గే అవకాశం ఉందన్నారు. పొలాల్లో ప్రకృతి సేంద్రీయ ఎరువుల వాడకం పెంచాలని కలెక్టర్ రైతులకు వివరించారు. అంతకుముందు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డ్రోన్స్ వినియోగంపై రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు, ఐసిఏఆర్ శాస్త్రవెత్త డా. సూగన్న, కేవీకే శాస్త్రవెత్త రమణయ్య, ఆత్మ పీడి రత్నకుమార్, ఏడిఏ నంద్యాల రాజశేఖర్, తాసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, ఎమ్పీటిసి, జెడ్పీటిసి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బుడగ జంగాల హాస్టల్ కు ప్రభుత్వం స్థలం కేటాయించాలని వినతి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 29:**
నంద్యాల జిల్లా,నందమూరి నగర్ లో ఉన్న బేడ బుడగ జంగాల అర్బన్ రెసిడెన్షియల్ హాస్టల్లో ఆ కుల రాష్ట్ర అధ్యక్షుడు తూర్పాటి మనోహర్ తనిఖీ చేశారు. అక్కడ వసతులు, సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బుడగ జంగాల హాస్టల్ కు ప్రభుత్వం స్థలంలో బిల్డింగు కేటాయించాలని డి ఆర్ ఓ, రామ్ నాయక్,సమగ్రశిక్ష అభియాన్ ఏపీ సి



ప్రేమంత్ కుమార్ కి వినతి పత్రం ఇచ్చారు. బేడ బుడగ జంగం పిల్లలు భిక్షాటన వైపు పోకుండా, చదివే ఉజ్వల భవిష్యత్తుకు నాంది, కావున ఇప్పుడు ఈ హాస్టల్ నందు 140 మంది దాకా విద్యార్థులు చదువుకునే అవకాశం కలిగి ఉన్నదని, ఒకటవ తరగతి నుంచి పదోవ తరగతి వరకు సౌకర్యం కలిగి ఉన్న వాటిని సద్వినియోగం చేసుకోవాలని, యావత్ జాతి ప్రజానీకానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ కార్యదర్శి సుబ్బారాయుడు, రాజేశ్వరమ్మ,s.జమ్మన్న నంద్యాల అధ్యక్షులు, టి. సుధాకర్, గిరిధర్, శిరసాల సుంకమ్మ తో కలిసి పాల్గొన్నారు.

# కడప మహానాడు సువర్ణాధ్యాయం.

**-నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు.**
**-మహా వేదిక పైకి అవకాశం రావడం పట్ల కృతజ్ఞతలు.**

**ఆంధ్ర ప్రగతి కడప మే 29:**
కడపలో జరిగిన మహానాడు కు అంచనాలకు మించి లక్షలాదిగా జనం తరలి రావడం కొత్త సువర్ణ అధ్యాయానికి నాంది పలికినట్లు అయిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ టీడీపీ పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ పేర్కొన్నారు. మహానాడు భారీ బహిరంగ సభ ముగిసిన అనంతరం ప్రసాద్ మాట్లాడారు. మహానాడు మహా



వేదికపైకి తనకు అవకాశం లభించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మహానాడు మహావేదిక పైకి అవకాశం కల్పించిన టిడిపి అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు ఏవిఆర్ ప్రసాద్ వెల్లడించారు. కడప మహానాడుకు ప్రొద్దుటూరు నియోజకవర్గం నుంచి వేలాదిగా జన సమీకరణ పూర్తిగా విజయవంతమైందని, అందుకు కృషి చేసిన ప్రతి నాయకునికి,కార్యకర్తకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు చెప్పారు.

# మహానందీశ్వరుడి హుండీ ఆదాయం రూ.62.17 లక్షలు.

**-ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి.**

**ఆంధ్ర ప్రగతి మహానంది మే 29:**
మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ లెక్కింపు నిర్వహించగా దేవస్థానానికి రూ.62,17,845 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఎన్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం ప్రధాన ఆలయాల్లో భక్తులు 61రోజులపాటు సమర్పించిన హుండీ కానుకలను లెక్కించామన్నారు. ఆలయాల ద్వారా రూ.61,59,832



అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ.26,683 గోసంరక్షణ ద్వారా రూ.31,330 వేలు వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు. అలాగే విదేశీ కరెన్సీ అరబ్ దినార్-1,10 డాలర్-1,1 డాలర్-3 వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏవో మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, నీలకంటేశ్వర్ రాజు, ఇన్స్పెక్టర్లు, వెలుగోడు గ్రూప్ దేవాలయాల ఈఓ జనార్దన్, అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్, శ్రీ బాలాజీ సేవా ట్రస్ట్,తిరుమల బాలాజీ సేవా సమితి,భ్రమరాంబిక సేవా సమితి, శ్రీరామ సేవ ట్రస్ట్ సేవకులు భక్తులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## పదవ తరగతిలో 550 ఆ పైన మార్కులు సాధించిన దూదేకుల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పంపిణీ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 29:** నంద్యాల అసెంబ్లీ పరిధిలో నివసిస్తున్న దూదేకుల విద్యార్థిని విద్యార్థులకు నగదు ప్రతిభ పురస్కారాలు నంద్యాల పట్టణ దూదేకుల సంఘం ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందని దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షుడు వాసవి దస్తగిరి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పి బాబన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన దూదేకుల సంఘం నాయకుల సమావేశంలో వాసవి దస్తగిరి మాట్లాడుతూ 2024- 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 550 మరియు ఆ పైన మార్కులు సాధించిన దూదేకుల కులానికి చెందిన, నంద్యాల అసెంబ్లీ పరిధిలోని దూదేకుల విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరుగుతుందని, కావున దీనికి గాను పదవ తరగతి మార్క్స్ మెమో, ఆధార్ కార్డ నేటి నుండి జూన్ నెల 15వ తేదీ లోపు ఈ క్రింది నంబర్లకు వాట్సఅప్ ద్వారా పంపి వారికి ఫోన్ చేయవలెనని సూచించారు.ఈ సమావేశంలో దూదేకుల సంఘం నంద్యాల పట్టణ అధ్యక్షుడు షేక్షావలి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోల్డ్ దస్తగిరి, జిల్లా కోశాధికారి హుస్సేనప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆదాం సాహెబ్, పట్టణ కోశాధికారి సోమశేఖర్, జిల్లా యూత్ అధ్యక్షుడు గబ్బర్ దస్తగిరి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాలు తదితరులు పాల్గొన్నారు నంద్యాల అసెంబ్లీ పరిధికి చెందిన మరియు అసెంబ్లీ పరిధిలో చదివిన దూదేకుల విద్యార్థులు పదో తరగతిలో 550 పైగా మార్పులు సాధించిన వారు ఎవరైనా కూడా ఈ ప్రతిభ పురస్కారాలకు అర్హులని, ప్రతి ఒక్కరికి నగదు పురస్కారము సన్మానము ప్రతిభా సర్టిఫికెట్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి 1.90 కోట్ల క్లెయిమ్.

### -టాటా ఏఐఏ టర్మ్ ఇన్సూరెన్స్ ద్వారా జీవిత భద్రత.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మే 29:**




ఇటీవల సాయి కుమార్ గౌడ్ రోడ్డు ప్రమాదంలో ఆకస్మిక మృతితో వారి కుటుంబం తీవ్ర విషాదంలో పడింది. అయితే ముందుగా తీసుకున్న టాటా ఏ ఐ ఏ టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా కుటుంబానికి ఆర్థికంగా భారీ భద్రత లభించింది. సాయి కుమార్ గౌడ్ గజనవరి 17, 2025న టాటా ఏ ఐ ఏ అడ్వైజర్ అయినటువంటి గజ్వేల్ కు చెందిన షేర్పల్లి ఆంజనేయులు ద్వారా వార్షిక ప్రీమియంగా 1,25,127 చెల్లించి టర్మ్ పాలసీ తీసుకున్నారు. మార్చి 9, 2025న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు.అయన నామినీగా ఉన్న అంక%శీ% ప్రసన్న ఏప్రిల్ 8న క్లెయిమ్ ప్రక్రియ ప్రారంభించారు. అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించిన అనంతరం మే 19, 2025న క్లెయిమ్ మొత్తం 1,90,00,000 ,వారి ఖాతాలోకి జమ చేయబడింది. పాలసీ తీసుకున్న మూడు నెలల్లోనే అనుకోని ప్రమాదంలో మరణించినప్పటికీ కోటి 90 లక్షల ఇన్సూరెన్స్ డబ్బులను నామిని అయినటువంటి అంకం ప్రసన్న అకౌంట్లో జమ చేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ జోనల్ హెడ్ భరణి యారడ మరియు కరీంనగర్ బ్రాంచ్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఒక సాధారణ ప్రీమియంతో అకాల మరణంలో కుటుంబానికి కోట్లలో భద్రత అందేలా టర్మ్ ఇన్సూరెన్స్ పనిచేస్తుంది. ప్రతి కుటుంబనేత, జీవిత భద్రతకు ఈ కాలంలో టర్మ్ బీమా తప్పనిసరి.ఈ ఉదాహరణ పాలసీ తీసుకున్న 45 రోజులలో ఆక్సిడెంట్ ద్వారా మరణించిన వ్యక్తి కుటుంబానికి కోటి రూపాయల బీమా తో పాటు 90 లక్షల ప్రమాద బీమా ఇవ్వడం జరిగింది, మీకు బీమా విషయంలో ఎలాంటి అపోహలు ఉన్న తొలగించడానికి మేము రెడీగా ఉన్నాము అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఎంప్లాయిస్, ఆదర్శ్ కుమార్,లీడర్స్, రాయపోలు ప్రసాద్, దూలం రమేష్, గూడెల్లి రాజు, నరేందర్ రావు, అడ్వైజర్లు, షేర్ పల్లి ఆంజనేయులు, విద్య సాగర్,వెన్నల స్వామి పాల్గొన్నారు. టర్మ్ పాలసీ గురించి అవగాహన పెంచేలా ఈ ఉదాహరణ నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

## శిల్పా సహకార్ షాపుల రద్దు ఏమైంది.?

### -నంద్యాల జిల్లా ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 29:**
నంద్యాల టిక్కే మార్కెట్ యార్డు లో ఉన్న శిల్పా సహకార్ ఆఫీసులో అంగళ్లు రద్దు ఏమైంది ముఖ్యమంత్రి ఏం చెప్పారు తులసి రెడ్డి ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారా ప్రజల్లో రాజీ కుదిరిందా అని ఆలోచిస్తున్నారు సమాధానం మంత్రి తులసి రెడ్డి మాజీ ఎమ్మెల్యే చెప్పాలి అని తెలియజేసిన ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి ప్రశ్నించారు.
నంద్యాల టిక్కీ మార్కెట్ యార్డ్ అక్కడి నుండి తొలగించి కలెక్టర్ ఆఫీస్ నిర్మిస్తామని మంత్రి తెలియజేశారు ఆ తర్వాత అక్కడ ఉన్న శిల్పా సహకార కాకుండా ఒక హొటల్కు మాత్రమే టెండర్ పిలిచారు. అది కూడా చాలా ఎక్కువగా హొటల్ వారు తీసుకున్నారు ఆ సందర్భంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి అయిన నేను ఇక్కడ కలెక్టర్ ఆఫీసు రాదు సంబంధిత అధికారులు మంత్రులతో చర్చించలేదు కావున వచ్చే ప్రశ్న లేదు అలాగే ఎస్పీ ఆఫీసు ఐలూరు దగ్గర హైవే రోడ్ల నిర్మిస్తా ఉన్నది కూడా రాదు అని తెలిపాను ఇంతవరకు ఎటువంటి సమాధానం లేదు మరియు ఆ సమయంలోనే మార్కెట్ డైరెక్టర్ తులసి రెడ్డిటెకే మార్కెట్ యార్డ్ కి వెళ్లి అక్కడే అధికారులతో శిల్ప సహకారం పేరుతో ఉన్న అన్నింటిని రద్దు చేయాలని అధికారులకు తెలిపారు అధికారులు మా దృష్టికి రాలేదు అని తెలిపారు వెంటనే తులసి రెడ్డి మున్సిపల్ ఆఫీస్ లో



అవినీతిపైనా మార్కెట్ యార్డ్ లో శిల్పా సహకారం తో ఉన్న అన్ని బోగస్ పేర్లతో ఉన్నవి వెంటనే రద్దు చేయాలి అని డిమాండ్ చేస్తూ, రాష్ట్రం ముఖ్యమంత్రి శ్రీశైలం కు వచ్చినప్పుడు ఆయన దృష్టికి తీసుకుని వెళ్లి విచారణ జరిపిస్తానని తెలిపారు అనేకసార్లు ముఖ్యమంత్రితో కలిశారు కానీ ఎటువంటి సమాధానం లేదు ప్రస్తుతం రాష్ట్ర మహానాడులో ముఖ్యమంత్రితో పాటు సంబంధిత మంత్రులు స్థానిక మంత్రి ఫారుక్ అందరూ ఉన్నారు చర్చించి నిర్ణయం ఏమి తీసుకున్నారు. నంద్యాలలో ప్రెస్ మీట్ పెట్టి ప్రజలకు తెలియజేయాలని అవినీతికి తావు లేకుండా రాష్ట్రంలో నిజాయితీ పాలన నడుస్తుందని చెప్పిన చంద్రబాబు మాటలు నిలబెట్టుకోవాలంటే వాస్తవాలు ప్రజలకు చెప్పాలి లేదా చేతివాటం బాగుంది అస్తవాచకం బాగుంది అందరికీ అదే పరిస్థితి ఉందని సమాధానం చెప్పకుండా అంటే అవినీతికి పాల్పడినట్లు ఆలోచించవలసి ఉంటుంది అని ప్రజల అనుకున్నట్లు మూడు కోట్ల రూపాయలు ముట్టినట్లు అవుతుందని అంగీకరించక తప్పదు, కావున ఏ విషయం రైతులకు మార్కెట్ యార్డ్ చైర్మన్ కు ప్రజలకు వివరంగా తెలియజేయాలని డిమాండ్ చేసిన ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్ మస్తాన్వలి సిపిఎం జిల్లా మాజీ నాయకులు.ముఖ్యమంత్రి మహానాడులో కొంతమంది ప్రజాప్రతినిధులు మంత్రులు కోవర్టులుగా ఉంటూ వైసీపీ వారికి లాభం చేకూర్చుతున్నారని చెప్పినారు. కావున మార్కెట్ యార్డ్ విషయం పైన వాస్తవాలు ప్రెస్ మీట్ పెట్టి ప్రజలకు తెలియజేయకుంటే చంద్రబాబు నాయుడు చెప్పినట్లు అంగీకరించిన వారు అవుతారు ప్రజలు కూడా ఇప్పటికే అనుకుంటున్నారు కావున నంద్యాలకు వచ్చిన వెంటనే మీడియా ద్వారా తెలియజేయాలని చేసిన ఆవాజ్ జిల్లా కార్యదర్శి సిపిఎం మాజీ జిల్లా నాయకులు ఎస్ మస్తాన్ వలి డిమాండ్ చేశారు.

## కూరగాయల మార్కెట్లో కాల్వల్లో పూడికలు తొలగింపు.

### -దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తున్న10వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ మజీద్.








**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 29:**
ఎన్నాళ్ల,కెన్నాళ్లకు నంద్యాల కూరగాయల మార్కెట్ లో కాల్వల్లో పూడికలు తొలగిస్తున్నారు.కొన్నేళ్లుగా మార్కెట్లోని కాల్వలు సరైన రీతిలో పూడికలు తొలగించకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుంది.మార్కెట్ పరిసరాల్లో కుళ్ళిపోయిన పండ్లు,కూరగాయలు, చెత్తాచెదారం తో నిండిపోయేది.మార్కెట్ కు వచ్చేవారు ముక్కు మూసుకొని కూరగాయలు,పండ్లు కొనుగోలు చేసి ఫ్రీ గా రోగాలు తీసుకొనిపోయేవారు.గత కొన్ని నెలలుగా కౌన్సిల్ లో వార్డ్ కౌన్సిలర్ అబ్దుల్ మజీద్ మార్కెట్ లో కాల్వల్లో పూడికలు తీయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అలుపెరగని యోధుడిలా కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు.దేవుడు కరుణించిన పూజారి కనురించరు అన్న సామెతల శానిటేషన్ అధికారులు కరుణించకుండా ఉండేవారు.మార్కెట్ కాల్వలపై కె.ఎస్.కె.న్యూస్ లో రావడం,కౌన్సిలర్ పట్టువదలని విక్రమార్కుడిలా పట్టుబట్టడంతో ఆయన కృషి ఫలించింది. గురువారం ఉదయం మున్సిపల్ శానిటరీ అధికారులు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి కాల్వల్లో పూడికలు తొలగిస్తున్నారు.మార్కెట్ పరిసరాలను అధికారులతో పర్యటించి సమస్యలు తెలియజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ అబ్దుల్ మజీద్ మాట్లాడుతూ ప్రతి రోజు మార్కెట్లో వచ్చే వేస్ట్ అంతా సిబ్బంది తీసుకొని వెళుతున్నారని అన్నారు.సిబ్బంది వెళ్ళినా తర్వాత కొందరు ఎక్కడ పడితే అక్కడ కుళ్ళిపోయిన పండ్లు, కూరగాయలు వేయడంతో మార్కెట్ దుర్గంధం గా మారి ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని అన్నారు.మార్కెట్లో వ్యాపారస్తులు అందరూ తప్పకుండా చెత్త ను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా పెద్ద,పెద్ద టబ్బులను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.పరిసరాలు శుభ్రంగా ఉంటే ఎలాంటి రోగాలు రావన్నారు. శానిటేషన్ అధికారులు, సిబ్బందికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.కాల్వల్లో కుళ్ళిపోయిన పండ్లు, కూరగాయలు,ప్లాస్టిక్ కవర్లు,కొబ్బరి బొండాలు తదితర వస్తువులు కాల్వల్లో వేయకుండా ఉండాలని అన్నారు.ప్రధానంగా వర్షాలు కురుస్తుండటం వల్ల కుళ్ళిపోయిన వస్తువులు ఎక్కడ పడితే అక్కడ పడేస్తే ఇంకా దుర్గంధం అధికం అవుతుందని అన్నారు.మార్కెట్ ఒక్కటే కాకుండా అన్ని వార్డుల్లో ప్రజలు చెత్తా,చెదారాన్ని కాల్వల్లో వేయకుండా డస్ట్ బిన్స్ ఏర్పాటుచేసుకోవాలన్నారు.మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి ప్రధానంగా వ్యాపారులు సహకరించాలని అన్నారు.రోడ్లపై చిరు వ్యాపారులు తప్పని సరిగా మీ బండ్ల వద్ద డస్ట్ బిన్స్ ఏర్పాటుచేసుకోవాలన్నారు.ఎవరో వస్తారు,ఏదో చేస్తారు అనకుండా మన వంతు బాధ్యతగా పరిసరాలు శుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే రోగాలు దరిచేరవన్నారు. మార్కెట్లో కాల్వల్లో పూడికలు పర్యవేక్షిస్తున్న కౌన్సిలర్ అబ్దుల్ మజీద్ ను పలువురు అభినందిస్తున్నారు. కౌన్సిలర్ అంటే ఇలా ఉండాలని,వార్డులో సమస్య వస్తె దగ్గరుండి సమస్యను పరిష్కరిస్తారని ప్రజలు పేర్కొంటున్నారు.

# మే 31 ఛలో సిద్దేశ్వరం.

## రాయలసీమ సాగునీటి హక్కుల సాధనే లక్ష్యంగా ప్రజా బహిరంగ సభ

### -వేలాదిగా తరలిరావాలని ప్రజలకు పిలుపునిచ్చిన బొజ్జా దశరథరామిరెడ్డి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 29:**
శ్రీశైలం రిజర్వాయర్ వద్ద పెద్ద గోతి పడినా %ా% అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయినా అలుగునూర్ రిజర్వాయర్ తెగిపోయినాగోరుకల్లు రిజర్వాయర్ కట్టలు కుంగిపోయినా
తుంగభద్ర ప్రాజెక్టుల గేట్లకు భద్రత లేకున్నా వాటి పటిష్ట భద్రతకై నేటి వరకు పాలకులలో ఏ మాత్రం చలనం లేదని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తీవ్రంగా విమర్శించారు.సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 9 వ వార్షికోత్సవం సందర్భంగా రాయలసీమ సాగునీటి సాధన సమితి నంద్యాల జిల్లా సంగమేశ్వరంలో మే 31 న నిర్వహిస్తున్న ప్రజా బహిరంగసభ నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా ఒక ప్రకటన విడుదల చేసారు. రాయలసీమలోని అనేక ప్రాజెక్టుల ప్రధాన కాలువల, ఉపకాలువల, పంట కాలువల, డిస్ట్రిబ్యూటరీల రూపురేఖలే లేకుండా చిద్రమైపోయినాయనీ,ప్రపంచ వారసత్వం సాగునీటి ప్రాజెక్టుగా గుర్తింపు పొందిన కేసీ కెనాల్ ఆయకట్టుకు నీరు ఎంతవరకు ఇస్తారో భరోసా ఇచ్చే పరిస్థితులు లేకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది దశాబ్దాల కిందట నిర్మాణం అయిన తుంగభద్ర ఎగువ కాలువ, తుంగభద్ర దిగువ కాలువల కింద హక్కుగా ఉన్న 4,36,000 ఎకరాల ఆయకట్టు భూమిలో కేవలం 1,30,000 ఎకరాల ఆయకట్టుకు మాత్రమే నేటికీ నీరు లభిస్తుండడం రాయలసీమ పట్ల పాలకుల వివక్షతకు నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. నాలుగు దశాబ్దాల కింద నిర్మాణం మొదలైన తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలుగొండ ప్రాజెక్టులు పాలకుల నిర్లక్ష్యం వలన ఇంకా మూడు దశాబ్దాలైనా పూర్తి అయ్యే పరిస్థితులు లేకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.
రాయలసీమలోని అనేక చెరువుల తూముల, అలుగుల, కట్టల అధోగతి పాలైనా వాటి మరమ్మత్తులకు నిధుల మంజూరుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదని విమర్శించారు.
గుండ్రేవుల రిజర్వాయర్, ఆర్డీఎస్ కుడి కాలువ, వేదవతి ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేసిన పాలకులు నిర్మాణాలను ఎందుకు కొనసాగించడం లేదని అయన ప్రశ్నించారు. హామీలు ఇచ్చిన సిద్దేశ్వరం అలుగు, సీడ్ హబ్, హార్టికల్చర్ హబ్ తదితర అంశాలపై పాలకులు కేవలం ప్రకటనలకే పరిమితమైనారే తప్ప ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ఎలాంటి కార్యాచరణ చేపట్టకపోవడాన్ని ఆయన తప్పుపట్టారు. రాష్ట్ర విభజన చట్టంలో వెనుకబడిన జిల్లాలకు ఉన్న ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు, జాతీయస్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం, అనంతపూర్ లో ఏఐఎంఎస్, గుంతకల్లు రైల్వే తదితర అంశాల పట్ల అత్యంత నిర్లక్ష్యంగా పాలకులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టిసీమ ద్వారా ఆదా అయిన కృష్ణా జలాలు రాయలసీమకు ఇవ్వకపోగా రాయలసీమ హక్కుగా ఉన్న కృష్ణా జలాలు శ్రీశైలం ప్రాజెక్టు దాటి సముద్రంపాలవుతున్నా %ా%90 లక్షల ఎకరాల ఆయకట్టుకు సరిపడే కృష్ణా జలాలను సముద్రంలో పారబోస్తూ, రాయలసీమలో హక్కులు ఉన్న ప్రాజెక్టుల క్రింద ఉన్న ఆయకట్టు భూములకు చివరి తడికి నీరు అందించక ఎండిపోయే పరిస్థితులతో తల్లడిల్లిపోతున్న రైతులు, రాయలసీమ పంట పొలాలు బీడు భూములుగా మారడంతో, రైతులు, పొట్ట కూటి కోసం వలస బాట పట్టిన రైతు కూలీల దీనస్థితి పాలకులకు కనిపించడం లేదా అని సూటిగా ప్రశ్నించారు.రాయలసీమలో 1500 కోట్ల రూపాయలు నిధులు ఖర్చు పెడితే వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి 10 లక్షల ఎకరాలలో సంవత్సరానికి 10,000 కోట్ల రూపాయల వ్యవసాయ ఉత్పాదన చేసే అవకాశం ఉన్నప్పటికీ రాయలసీమకు నిధులు విడుదల చేయకుండా ప్రతిపాదనలతో కాలం గడుపుతూ రాయలసీమకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.రాయలసీమలో కార్యాలయాల ఏర్పాటు అటుంచి, ఉన్న కార్యాలయాలను కూడా ఎత్తుకుపోతున్నా,కీలకమైన కృష్ణానది యాజమాన్య బోర్డు కూడా అమరావతిలో ఏర్పాటు చేసుకుంటూ..లక్ష కోట్ల రూపాయల నిధులను అమరావతిలో ఖర్చు పెడుతూ..
దాన్ని ఆర్థిక, వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చేస్తూఅభివృద్ధి, ఉద్యోగం, ఉపాధి అవకాశాలన్నీ ఆ ప్రాంతం వారికి కలగ చేస్తూ రాయలసీమ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కూడా లేకుండా చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు.రాయలసీమను మభ్యపరిచే దిశగా "గోదావరి - బనకచర్ల" ను చేపట్టడమే కాకుండా, పదకొండేళ్ళ నుంచి ప్రత్యేక ప్యాకేజి నిధులను అడగకుండా మౌనంగా వున్న పాలకులు ఆ నిధులను "గోదావరి - బనకచర్ల" అనుసంధానానికి మళ్లించే దిశగా పాలకులు అడుగులు వేస్తున్నారని అన్నారు. ఇంకా ఎన్నేళ్లు మౌనంగా ఉందామనీ వెనకబడిన ప్రాంతాల నిర్లక్ష్యం పట్ల పాలకుల వైఖరిని ప్రశ్నించేలాగా ప్రజలందరూ చైతన్యవంతులవ్వాలని అన్నారు. రాయలసీమ ప్రగతి చేపట్టేలాగా పాలకులపై ఒత్తిడి తెద్దాం.ప్రతి గడప నుంచి సిద్దేశ్వరానికి కదులుదాం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధన ఉద్యమంలో భాగస్వామ్యులవుదాం ..మే 31 న సంగమేశ్వరంలో జరిగే ప్రజా బహిరంగసభ విజయవంతానికై ప్రజలు వేలాదిగా తరలిరావాలని బొజ్జా ప్రజలకు పిలుపునిచ్చారు.

# బంగ్లాదేశ్‌లో ఎన్నికలు?



**న్యూ ఢిల్లీ :** పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో నిరసనలు కొనసాగుతున్నాయి. ముహమ్మద్ యూనస్ సారథ్యంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంపై స్థానికంగా ఒత్తిడి పెంచింది. డిసెంబర్ కల్లా దేశంలో ఎన్నికలు నిర్వహించాలని పలు పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వేలాది మంది యువజనులు, బీఎన్‌పీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా నిరసన చేపడుతున్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ ఎన్నికలపై ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ స్పందించారు. ఈ ఏడాది డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది (2026) జూన్ మధ్య ఎప్పుడైనా ఎన్నికలు జరగొచ్చని చెప్పారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న యూనస్.. టోక్యోలో నిర్వహించిన ఓ పబ్లిక్ ర్యాలీలో ఈ మేరకు ప్రకటన చేశారు. కొన్ని సంస్కరణలు చేపడుతున్నట్లు చెప్పారు. సంస్కరణల అమలు తీరును బట్టి ఈ ఏడాది డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది జూన్ మధ్యలో ఎన్నికలను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. గతేడాది బంగ్లాలో రాజకీయ అస్థిరత నెలకొన్న విషయం తెలిసిందే. ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థుల ఉద్యమం హింసాత్మకంగా మారింది. వేలాది మంది నిరసనకారులు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్రజా ఉద్యమానికి జడసి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి దేశం వీడారు. దీంతో రంగంలోకి దిగిన ఆర్మీ దేశాన్ని తమ చేతుల్లోకి తీసుకుంది. ఆ తర్వాత బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ చీఫ్ అడ్వయిజర్‌గా నోబెల్ బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ బాధ్యతలు చేపట్టారు. గతేడాది ఆగస్టు 8న ఆయన తాత్కాలిక ప్రభుత్వాధినేతగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ దేశంలో మళ్లీ రాజకీయ సంక్షోభం రాజుకుంటున్నది. తన పదవికి రాజీనామా చేస్తానని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మొహమ్మద్ యూనస్ హెచ్చరించినట్లు వార్తలు వెలువడ్డాయి. ఆర్మీ చీఫ్‌కి వ్యతిరేకంగా మరో ఉద్యమాన్ని నిర్వహించాలన్న ఆలోచనతోనే యూనస్ రాజీనామా బెదిరింపులు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ప్రస్తుత రాజకీయ వాతావరణం, నిరసనల మధ్య తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేకపోతున్న కారణంగానే రాజీనామా చేయాలని యూనస్ యోచిస్తున్నట్లు విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న నేషనల్ సిటిజన్ పార్టీ(ఎన్‌సీపీ) కన్వీనర్, విద్యార్థి ఉద్యమ నాయకులలో ఒకరైన నహీద్ ఇస్లామ్ బీబీసీకి తెలిపారు. డిసెంబర్ కల్లా దేశంలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది యువజనులు, బీఎన్‌పీ కార్యకర్తలు బుధవారం ఢాకాలో ప్రదర్శన నిర్వహించారు. డిసెంబర్ కల్లా జా తీయ ఎన్నికలు జరగాలని, వెంటనే ఇందుకు సన్నాహాలు ప్రారంభించాలని బీఎన్‌పీ తాత్కాలిక చైర్మన్ తారీఖ్ రెహ్మాన్ డిమాండు చేశారు. లండన్ నుంచి వర్చువల్‌గా ఆయన ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. యూనస్ ఆశీస్సులతో కొత్తగా విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పడిన నేషనల్ సిటిజెన్ పార్టీకి వ్యతిరేకంగా తమ బలాన్ని ప్రదర్శిస్తూ వేలాది మంది విద్యార్థులు నేటి ర్యాలీలో పాల్గొన్నారు.

# 'మోదీ జీ.. ఎవరి సత్తా ఏంటో ఎన్నికల్లో చూస్కుందాం'





**కోల్‌కతా:** ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమబెంగాల్ పర్యటనలో మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. మమతా బెనర్జీ ప్రభుత్వం ఒక అవినీతి ప్రభుత్వమని, హింసాత్మక ప్రభుత్వమని ప్రధాని మోదీ ఘాటుగా విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం పశ్చిమబెంగాల్ ప్రజలు.. మమతా బెనర్జీ ప్రభుత్వం అరాచకాలపై కన్నీళ్లు పెట్టుకుంటున్నారంటూ మోదీ వ్యాఖ్యానించారు. పశ్చిమ బెంగాల్ లో ప్రభుత్వాన్ని మార్చాల్సిన సమయం ఆసన్నమైందని కూడా ప్రజల భావనగా ఉందని మోదీ తెలిపారు. దీనికి సీఎం మమతా బెనర్జీ తనదైన శైలిలో జవాబిచ్చారు. తాను ప్రధాని మోదీ తరహాలో వ్యాఖ్యానించలేనంటూనే వచ్చే ఎన్నికల్లో ఎవరి సత్తా ఏమిటో తెలుస్తుందన్నారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఎవరి పక్షాన ఉన్నారో అనేది తేలుతుందని మోదీకి సవాల్ విసిరారు. మోదీ వ్యాఖ్యలపై కౌంటర్ రిప్లై ఇచ్చిన మమతా.. ' ఎన్నికలు రానివ్వండి. చూద్దాం.. ఎవరి సత్తా ఏమిటో తేలుతుంది. ప్రజలు ఎవరు పక్షాన ఉన్నారో చూద్దాం. మా వెంట, మా పార్టీ వెంట రాష్ట్ర ప్రజలు ఉన్నారని నేను బలంగా నమ్ముతున్నా. ఎవరి సత్తా ఏమిటో ఎన్నికల్లో చూస్కుందాం' అని మోదీకి మమతా సవాల్ విసిరారు. ఈరోజు(గురువారం) ప్రధాని మోదీ పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని అలీపుర్దౌర్ బహిరంగ సభలో మాట్లాడుతూ.. మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని తూర్పార బట్టారు. పశ్చిమ బెంగాల్ ఎక్కడ చూసినా అవినీతి, అల్లర్లు, హింస ఇవే కనిపిస్తున్నాయంటూ విమర్శలు చేశారు. పశ్చిమ బెంగాల్ లో ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం కూడా లేదు. వచ్చే ఏప్రిల్ నెలలో పశ్చిమ బెంగాల్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ తరుణంలో ప్రధాని మోదీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

# బెంగాల్‌లో 'నిర్మమత సర్కార్'



**ఇంటర్నెట్‌డెస్క్:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ఉద్దేశించి ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రం వరుస సంక్షోభాలతో సతమతమవుతోందని అన్నారు. ముర్షిదాబాద్, మాల్దాలో చోటుచేసుకున్న ఘర్షణలు ఆమె ప్రభుత్వ క్రూరత్వం, ఉదాసీనతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'నిర్మమత (దయలేని) ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఆ రాష్ట్రంలో నిర్వహించిన ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇటీవల మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు ప్రధాన రహదారులు, రైల్వే ట్రాక్‌లను దిగ్బంధించారు. ఈ క్రమంలోనే పోలీసులపైనా ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో లాఠీఛార్జికి దారితీసింది. ముర్షిదాబాద్ ప్రాంతంలో పోలీసు వాహనాలకు నిప్పు పెట్టడం వంటి ఘటనలతో అక్కడ విధ్వంసానికి దారితీసింది ఈ ఘర్షణలపై కలకత్తా హైకోర్టు నియమించిన నిజనిర్ధారణ కమిటీ ఇచ్చిన నివేదికతో ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్‌చట్ట వ్యతిరేక నిరసనల ఫలితంగా చెలరేగిన మతపరమైన ఘర్షణలకు స్థానిక ఎమ్మెల్యే, నాయకులు కారణమని నివేదిక ప్రస్తావించింది. ఆ సమయంలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని ఎత్తిచూపింది. ఈ వ్యవహారం భాజపా చేతిలో అస్త్రంగా మారింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో తాజా ర్యాలీలో మమత ప్రభుత్వాన్ని మోదీ ఎండగట్టారు. "రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ వ్యక్తులు కొన్ని ఇళ్లను గుర్తించి తగులబెడుతుంటే, పోలీసులు దానిని అడ్డుకోకుండా చూస్తూ ఉంటే.. అది ఎంతటి భయానక పరిస్థితో అర్థంచేసుకోండి. ఇక్కడి ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం లేదు. ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా..? బుజ్జగింపు రాజకీయాల పేరిట గూండాలకు స్వేచ్ఛనిచ్చారు. ఇక్కడ ప్రతి సమస్యకు కోర్టు జోక్యం చేసుకోవాల్సి వస్తుంది. లేకపోతే ఏదీ పరిష్కారం కాదు" అని మోదీ దుయ్యబట్టారు.

**పాక్ గడ్డపై మూడుసార్లు దాడులు..**

ఈ ర్యాలీలో ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. "ఆ ఆపరేషన్ ఇంకా పూర్తికాలేదని బెంగాల్ గడ్డ మీద నిలబడి, 140 కోట్ల మంది భారతీయుల తరఫున ప్రకటిస్తున్నాను. ఏప్రిల్ 22 జరిగిన పహల్గాం ఉగ్రదాడిపై బెంగాల్‌లో కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. సిందూరం శక్తి ఏంటో మన ఆర్మీ ఉగ్రవాదులకు రుచి చూపించింది. మనం వారి ఇంట్లోకి ప్రవేశించి, మూడుసార్లు దాడులు చేశామని పాకిస్థాన్ అర్థం చేసుకోవాలి" అని అన్నారు. 2016లో జరిగిన సర్జికల్ స్ట్రైక్స్, 2019లో జరిగిన బాలాకోట్ దాడులు, ఇప్పటి ఆపరేషన్ సిందూర్‌ను ఉద్దేశించి మోదీ పరోక్షంగా ప్రస్తావించారు.

# పాకిస్తాన్‌కు గూఢచర్యం.. ప్రభుత్వ ఉద్యోగి అరెస్ట్

ఢిల్లీ: భారత్‌లో విస్తరించిన పాకిస్తాన్ నిఘా సంస్థలకు సంబంధించిన సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే పాకిస్తాన్‌కు గూఢచర్యం చేస్తున్న పలువురిని అరెస్ట్ చేశారు. ఇక, తాజాగా మరో ప్రభుత్వ ఉద్యోగి గూఢచర్యం ఆరోపణలపై అరెస్టయ్యాడు. అతడి ఫోన్‌లో పాకిస్తాన్‌కు చెందిన పలు నంబర్లు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన ప్రభుత్వ ఉద్యోగి సకూర్ ఖాన్ మగళియార్ గూఢచర్యం ఆరోపణలపై అరెస్టయ్యాడు. సకూర్ ఖాన్ స్టేట్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీస్‌లో పనిచేస్తున్నాడు. తాజాగా సకూర్ ...

తీసుకొన్నాయి. ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ చౌద్రీ మాట్లాడుతూ.. సకూర్‌ఖాన్‌పై గత కొన్ని వారాలుగా దర్యాప్తు బృందాలు నిఘా పెట్టాయి. అతడికి పాక్ దౌత్య కార్యాలయంతో సంబంధాలపై కూడా సందేహాలున్నాయి. సకూర్ అనుమానాస్పద కార్యకలాపాల గురించి ఉన్నత స్థాయి నుంచి సమాచారం అందింది. దీంతో వాటిని ప్రశ్నించి.. నిర్ధారించుకునేందుకు అరెస్ట్ చేసినట్టు తెలిపారు. ఇక, సకూర్ ఖాన్ ఫోన్‌లో పలు పాకిస్థానీ నంబర్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వాటి గురించి సంతృప్తికరమైన వివరణ మాత్రం అతడి నుంచి రావడం లేదని దర్యాప్తు బృందాలు ...

అతడు అంగీకరించాడు. ఇప్పటివరకు అతడి ఫోన్‌లో ఎటువంటి మిలిటరీ సమాచారం లేదని అధికారులు వెల్లడించారు. కాకపోతే కొన్ని ఫైల్స్‌ను అతడు డిలీట్ చేసినట్లు గుర్తించారు. ఇక ఖాన్‌కు ఉన్న రెండు బ్యాంకు ఖాతాలపై దృష్టిసారించారు. ఇదిలా ఉండగా.. సకూర్ ఖాన్ స్వస్థలం పాక్ సరిహద్దుల్లోని జైసల్మేర్ జిల్లా బరోడా గ్రామంలోని మంగళియార్ ధాని. ఇతడు గత రాష్ట్ర ప్రభుత్వంలో ఓ మంత్రికి వ్యక్తిగత సహాయకుడిగా కూడా పనిచేయడం సంచలనంగా మారింది. సదరు మాజీ మంత్రిది కూడా ఇదే గ్రామం కావడం గమనార్హం. దర్యాప్తు వర్గాలు మాత్రం ...

## చిరునామా కనుగొనడంలో ఇబ్బందులకు ఇక చెక్!



**న్యూఢిల్లీ :** మహానగరాల్లో కొత్తవారు ఏదైనా ఒక అడ్రస్ కనుగొనడమంటే కత్తి మీద సాము చేయడం వంటిదే. గూగుల్ మ్యాప్ సైతం కచ్చితత్వంతో మనం కోరుకున్న చిరునామాకు మనలను తీసుకెళ్లలేకపోతున్నది. కొన్నిసార్లు మనం వెళ్లదలచుకున్న ప్రదేశాన్ని సమీపంలోని బండగుర్తు (ల్యాండ్‌మార్క్) ఆధారంగా కనుగొనాల్సి వస్తుంది. ఈ సమస్యలన్నింటికీ చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రతి ఇంటికి (చిరునామాకు) ఆధార్ తరహాలో ఓ ప్రత్యేకమైన డిజిటల్ గుర్తింపు నంబర్ ఇవ్వనున్నట్టు తెలిసింది. దీంతో ప్రతి భారతీయుడి నివాసానికి అధికారికమైన ఓ ప్రత్యేక గుర్తింపు నంబర్ (డిజిపిన్ నంబర్) లభించనుంది. తాను నివసిస్తున్న ప్రదేశానికి భవిష్యత్తులో ఇదే ఐడీ ప్రూఫ్‌గా మారనుంది. నివాసాలను, ప్రదేశాలను కచ్చితంగా, వేగంగా కనుగొనే లక్ష్యంగా ఈ ప్రత్యేక డిజిటల్ ఐడీ నంబర్ పంపిణీకి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్టు ఓ ఆంగ్ల పత్రిక వార్తా కథనాన్ని ప్రచురించింది. ప్రస్తుతమున్న భౌతిక చిరునామాలను డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) వ్యవస్థలో అనుసంధానం చేయడానికి కేంద్రం సన్నాహాలు చేస్తున్నది. ప్రస్తుతం దేశంలో అడ్రస్‌ల డాటాను నిర్వహించేందుకు ఓ ప్రామాణికమైన వ్యవస్థ అందుబాటులో లేదు. దీంతో ఈ పరిస్థితిని ఆసరా చేసుకొని చాలామంది తప్పుడు అడ్రస్‌లతో మోసాలకు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఈ చిరునామాల డాటాకు సంబంధించి దేశంలో స్పష్టమైన నియమ నిబంధనలు అమలులో లేకపోవడంతో పలు ప్రైవేటు కంపెనీలు పౌరుల వద్ద వారి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి, వారి అనుమతి లేకుండానే ఇతరులతో పంచుకుంటున్నాయి. ప్రభుత్వం అమలుచేయనున్న కొత్త డిజిటల్ ఐడీలతో ఈ అక్రమాలన్నింటికీ అడ్డుకట్టవేయవచ్చని ఆ పత్రిక కథనం వివరించింది. డిజిటల్ ఐడీలతో పౌరుల వ్యక్తిగత వివరాలు వారి నియంత్రణలో ఉండిపోతాయి. ఎవరైనా ఆ వివరాలను పొందాలంటే ఇకపై సదరు వ్యక్తి అనుమతి ద్వారానే సాధ్యం కానుంది.

## కాంట్రాక్టులపై సంతకాలు చేస్తారు.. డెలివరీలు జరగవు




**ఇంటర్నెట్‌డెస్క్:** రక్షణ రంగంలోని ప్రధాన కాంట్రాక్టులపై సంతకాలు జరుగుతాయి కానీ.. డెలివరీలు మాత్రం మొదలుకావని వాయుసేన అధిపతి ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఐఐ వార్షిక సమావేశంలో ఆయన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలోనే ఈ వ్యాఖ్యలు చేశారు. "చాలా సార్లు కాంట్రాక్టులపై సంతకాలు జరుగుతాయి.. కానీ, సిస్టమ్స్ (ఆయుధాలు) మాత్రం ఎప్పటికీ అందవు. టైమ్‌లైన్ ప్రధాన సమస్య. సకాలంలో పూర్తయిన ఒక్క ప్రాజెక్టు కూడా నాకు గుర్తుకురావడంలేదు. మనం చేయలేని పనికి ఎందుకు వాగ్దానాలు చేయడం? తేజస్ ఎంకే1 చాలా ఆలస్యమైంది. ఇక తేజస్ ఎంకే2 ప్రొటోటైప్ కూడా అందుబాటులోకి రాలేదు. ఇక ఆమ్కా ఫైటర్‌కు సంబంధించి ఇప్పటి వరకు నమూనా విమానం కూడా రాలేదు. మన దళాలు.. పరిశ్రమ మధ్య విశ్వాసం పెరగాల్సిన అవసరం ఉంది. పారదర్శకత చాలా అవసరం. మనం ఒక్కసారి దేనికైనా కట్టుబడితే.. దానిని అందించి తీరాల్సిందే. మేకిన్ ఇండియా కోసం వాయుసేన శక్తివంచన లేకుండా కృషి చేస్తోంది. మనం ఈ రోజు సంసిద్ధంగా ఉంటేనే.. భవిష్యత్తుకు సన్నద్ధం కాగలము. రానున్న పదేళ్లలో.. మన పరిశ్రమలు ఉత్పత్తిని గణనీయంగా పెంచగలవు. కానీ, ప్రస్తుతానికి మనం త్వరగా చర్యలు తీసుకోవడం అవసరం. దళాలను శక్తిమంతం చేసుకొంటేనే యుద్ధాలు గెలుస్తాం" అని పేర్కొన్నారు.

**యుద్ధ రంగం వేగంగా మారిపోతోంది!**

యుద్ధ రంగంలో వేగంగా మారిపోతున్న సాంకేతికతలను అందిపుచ్చుకోవాలని ఎయిర్ మార్షల్ ఏపీ సింగ్ సూచించారు. "మన నౌకాదళాధిపతి చెప్పినట్లు యుద్ధ రంగం వేగంగా మారిపోతోంది. ప్రతి రోజు సరికొత్త టెక్నాలజీలు అందుబాటులోకి వస్తున్నట్లు చూస్తున్నాం. ఆపరేషన్ సిందూర్‌తో.. మనం ఎక్కడ ఉన్నాం.. భవిష్యత్తుకు ఏం కావాలనే దానిపై స్పష్టమైన అవగాహన వచ్చింది. మనం చేయాల్సింది చాలా ఉంది. ఆమ్కా ప్రాజెక్టును ప్రైవేటు సెక్టార్ కోసం కూడా క్లియర్ చేశారు. ఇది చాలా పెద్ద నిర్ణయం. మన ప్రైవేటు రంగంపై దేశానికి ఆ స్థాయిలో విశ్వాసం ఉంది. భవిష్యత్తులో భారీ మార్పులకు ఇది బాటలు పరుస్తుంది" అని పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరిలో కూడా వాయుసేనాధిపతి తేజస్ డెలివరీలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "తయారీ సంస్థలు ఉత్పత్తి వేగం పెంచడానికి అత్యాధునిక వ్యవస్థలపై పెట్టుబడులు పెట్టాలి. వారి మానవ వనరుల నైపుణ్యాలకు మెరుగులు దిద్దాలి. తేజస్ తొలి ఎయిర్ క్రాఫ్ట్ 2001లోనే గాల్లోకి ఎగిరింది. 2016 నుంచి ఇప్పటి వరకు తొలి 40 విమానాల డెలివరీ కూడా పూర్తికాలేదు" అని నాడు ఆయన వ్యాఖ్యానించడం సంచలనం సృష్టించింది.

## 'ఇంకా ఎక్కువే చేయగలం' పాక్‌కు రాజ్‌నాథ్ హెచ్చరిక



**న్యూఢిల్లీ:** 'చేయాలనుకుంటే మనం ఇంకా ఎక్కువే చేయగలం. అయితే ప్రపంచానికి సంయమనం అనే సందేశాన్ని అందించాలనే ఉద్దేశంతోనే వెనుకకు తగ్గాం. ఒక ఉదాహరణగా నిలిచాం' అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మరోమారు పాకిస్తాన్‌ను హెచ్చరించారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు దిగినప్పటికీ, భారతదేశం సంయమనంలో మెలిగిందని, మన సైన్యం ప్రపంచం ఎదుట వ్యూహాత్మక సమన్వయాన్ని ప్రదర్శించాలని నిర్ణయించుకున్నదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈరోజు (గురువారం) న్యూఢిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సర్వసభ్య సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ భద్రత, స్వావలంబనలోని ద్వంద్వ లక్ష్యాలను నొక్కిచెప్పారు, భారతదేశ రక్షణ సంసిద్ధతను బలోపేతం చేయడంలో 'మేక్ ఇన్ ఇండియా' చొరవను ఆయన ప్రశంసించారు. తాము మొదట ఉగ్రవాద స్థావరాలను, ఆపై శత్రువుల సైనిక స్థావరాలను, వైమానిక స్థావరాలను ఎలా నాశనం చేశామనేది అందరూ చూశారన్నారు. మనం ఇంకా ఎక్కువ చేయగలిగినప్పటికీ సంయమనం పాటించామని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి భారతదేశం నుంచి వచ్చిన సైనిక ప్రతిస్పందన 'ఆపరేషన్ సిందూర్' ఒక కొలత కలిగిన నిర్ణయాత్మక దాడి రాజ్‌నాథ్ అన్నారు. భవిష్యత్‌లో పాక్‌తో ఎప్పుడు చర్చలు జరిగినా అవి ఉగ్రవాదం, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ గురించి మాత్రమే ఉంటాయి. పాకిస్తాన్‌తో మరే ఇతర అంశంపై చర్చ ఉండదని రాజ్‌నాథ్ ప్రకటించారు. పీఓకే ప్రజలు మన కుటుంబ సభ్యులు. భౌగోళికంగా, రాజకీయంగా మన నుండి వేరయిన మన సోదరులు, ఏదో ఒక రోజు వారు ఖచ్చితంగా భారత ప్రధాన స్రవంతిలోకి తిరిగి వస్తారని గట్టిగా నమ్ముతున్నామని రాజ్‌నాథ్ అన్నారు. దశాబ్దాలుగా విడిగా ఉంటున్నప్పటికీ, పీఓకే-భారత ప్రజల మధ్య భావోద్వేగ , సాంస్కృతిక బంధం బలంగా ఉందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 30 మే 2025



## బౌలింగ్‌కు అనుకూలంగా ఉండటంతోనే

# బౌలింగ్ ఎంచుకున్నా

### ఆర్‌సీబీ కెప్టెన్ రజత్ పటీదార్

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరుగుతున్న క్వాలిఫయర్-1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఆర్‌సీబీ కెప్టెన్ రజత్ పటీదార్ అన్నాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. పిచ్ చూడటానికి చాలా కఠినంగా కనిపిస్తోంది. పిచ్ పూర్తిగా గడ్డితో కవర్ చేసింది ఉంది. వీలైనంత వరకు ఆరంభ ఓవర్లలోనే ఈ అడ్వాంటేజ్‌ను వాడుకోవడానికి ప్రయత్నిస్తాం. గత మ్యాచ్‌లో ప్రతీ ఒక్కరు 100 శాతం కంటే ఎక్కువ ఎఫర్ట్ పెట్టారు. జితేశ్, సాల్ట్, కోహ్లీ అసాధారణ ప్రదర్శన కనబర్చారు. తుది జట్టులో ఒక మార్పు చేశాం. నువాన్ తుషారా స్థానంలో హాజెల్ వుడ్ తిరిగొచ్చాడు.'అని రజత్ పటీదార్ చెప్పుకొచ్చాడు.మరోవైపు టాస్ గెలిచినా తాము ముందుగా బ్యాటింగ్ చేసేవాళ్లమని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. 'మేం ముందుగా బ్యాటింగే చేయాలనుకున్నాం. ఇక్కడి రికార్డ్స్ ముందుగా బ్యాటింగ్ చేసిన జట్లకే అనుకూలంగా ఉన్నాయి. కాబట్టి మాకు విజయం దక్కుతుందనే ఆశతో ఉన్నాను. ప్రేక్షకుల నుంచి మద్దతు అవసరం. వారి అరుపులు మాకు శక్తినిస్తాయి. మా ఓపెనర్ల ఫియర్‌లెస్ గేమ్ అద్భుతం. మార్కో జాన్సెన్ స్థానంలో అజ్మతుల్లా ఆడుతున్నాడు.'అని శ్రేయస్ అయ్యర్ తెలిపాడు.తుది జట్లు:పంజాబ్ కింగ్స్: ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, జోష్ ఇంగ్లిస్(కీపర్), శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), నెహాల్ వధేరా, శశాంక్ సింగ్, మార్కస్ స్టోయినిస్ అజ్మతుల్లా ఒమర్‌జాయ్, హర్‌ప్రీత్ బ్రార్, అర్ష్‌దీప్ సింగ్, కైల్ జేమీసన్ఆర్‌సీబీ: విరాట్ కోహ్లీ, ఫిలిప్ సాల్ట్, రజత్ పాటిదార్(కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టోన్, జితేష్ శర్మ(కీపర్), రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, యష్ దయాల్, జోష్ హేజిల్‌వుడ్, సుయాష్ శర్మ.

# శ్రేయస్ కు తీవ్ర అన్యాయం

### మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్



ఇంగ్లాండ్ పర్యటన కోసం ఎంపిక చేసిన భారత జట్టుపై పలు ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా కొంతమంది ప్లేయర్లను ఎంపిక చేయకపోవడం, సర్ప్రైజింగ్ గా మరికొంతమందిని ఎంపిక చేయడం విచిత్రంగా ఉంది. అసలు ఆటగాళ్లను ఇంత ముఖ్యమైన పర్యటనకు ఏ బేస్ పై ఎంపిక చేశారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా అటు దేశవాళీల్లోనూ, ఇటు వన్డేల్లో, ఐపీఎల్లో చక్కగా రాణిస్తున్న శ్రేయస్ అయ్యర్ ను పక్కన పెట్టడంపై మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ అసంతృప్తి వ్యకత్ం చేశాడు. అన్ని ఫార్మాట్లలో శ్రేయస్ బాగా ఆడుతున్నాడని, అలాంటి ఆటగాడిని పక్కన పెట్టడం ఏంటని ప్రశ్నిస్తున్నాడు. ఇక ఏ గణాంకాలు తీసుకుని శ్రేయస్ ను పక్కన పెట్టారని అడుగుతున్నాడు. అదే సమయంలో జట్టులోకి నూతనంగా ఎంపికైన గుజరాత్ టైటాన్స్ బ్యాటర్ సాయి సుదర్శన్ పై చర్చను లెవనెత్తాడు. నిజానికి సుదర్శన్ చాలా మంచి ఆటగాడని, ఐపీఎల్లో సత్తా చాటి ఆరెంజ్ క్యాప్ ను సొంతం చేసుకున్నాడని కైఫ్ గుర్తు చేశాడు. కేవలం ఐపీఎల్ ప్రదర్శననే ఇంగ్లాండ్ టూరుకు గీటురాయిగా తీసుకోవద్దని, అతని రెడ్ బాల్ ఫార్మాట్ ప్రదర్శనను కూడా చూడాలని హితవు పలికాడు. ఒకవేళ ఐపీఎల్ ప్రదర్శనే గీటురాయి అనుకుంటే శ్రేయస్ కూడా బాగా రాణించాడని, అటు పంజాబ్ కెప్టెన్ గా వ్యవహరించి, 11 ఏళ్ల తర్వాత ప్లే ఆఫ్స్ కు తీసుకొచ్చిన విషయాన్ని స్పష్టం చేశాడు. అసలు సెలెక్టర్లు ఏ బేసిస్ పై ఆటగాళ్లను ఎంపిక చేస్తున్నారని ప్రశ్నించాడు. బీసీసీఐ, సెలెక్టర్లు ద్వంద్వ వైఖరితో నిర్ణయాలు తీసుకున్నారని దుయ్యబట్టాడు.ఇక 11 ఏళ్ల తర్వాత ఐపీఎల్ ప్లే ఆఫ్స్ కు క్వాలిఫై అవడంపై పంజాబ్ జట్టు కెప్టెన్ శ్రేయస్ అనందం వ్యక్తం చేశాడు. ముఖ్యంగా హెడ్ కోచ్ రికీ పాంటింగ్ తనకు కావాల్సినంత ఫ్రీడమ్ ఇవ్వడంతోనే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొన్నాడు. నిర్ణయాలను సొంతంగా తీసుకునే స్వేచ్ఛను ఇచ్చాడని, దీంతో తను చాలా ఫ్రీగా పని చేశానని పేర్కొన్నాడు. మరోవైపు ఈ సీజన్ లో అదరగొట్టిన పంజాబ్.. 9 విజయాలతో ఓవరాల్ గా 19 పాయింట్లతో లీగ్ టేబుల్లో టాప్ లో నిలిచింది. దీంతో క్వాలిఫయర్ 1కు అర్హత సాధించింది. గురువారం జరిగే క్వాలిఫయర్ 1లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు ఫైనల్ చేరగా.. మరో జట్టు క్వాలిఫయర్ 2 ఆడుతుంది. ఇక ఎలిమినేటర్ మ్యాచ్ లో భాగంగా ఈనెల 30న ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో ఓడిన జట్టు టోర్నీ నుంచి నిష్క్రమిస్తుండగా, గెలిచిన జట్టు క్వాలిఫయర్ 2 ఆడుతుంది. ఇక ప్లే ఆఫ్స్ కు చేరిన నాలుగు జట్లలో ముంబై ఇండియన్స్ ఐదుసార్ల చాంపియన్ గా నిలవగా, గుజరాత్ టైటాన్స్ ఒక్కసారి టైటిల్ కొట్టింది. మూడుసార్లు ఆర్సీబీ, ఒక్కసారి పంజాబ్ కింగ్స్ రన్నరప్ తోనే సరిపెట్టు కున్నాయి.

# ఫైనల్లో బెంగళూరు

**8 వికెట్ల తేడాతో ఘనవిజయం**

**101 రన్స్‌కే పంజాబ్ ఆలౌట్**

**చెలరేగిన బౌలర్లు**

**సాల్ట్ అజేయ అర్ధసెంచరీ**

ముల్లన్‌పూర్: 'ఈ సాల కప్ నమ్దే' అంటూ దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తమ కల నెరవేర్చుకునేందుకు మరో అడుగు దూరంలోనే నిలిచింది. గురువారం టేబుల్ టాపర్ పంజాబ్ కింగ్స్‌తో జరిగిన క్వాలిఫయర్1లో 8 వికెట్ల తేడాతో ఆర్‌సీబీ ఘనవిజయం సాధించింది. దీంతో తొమ్మిదేళ్ల తర్వాత ఫైనల్లో అడుగు పెట్టింది. 2009, 2011, 2016 సీజన్లలోనూ తుది పోరుకు చేరినా రన్నరప్‌తోనే సరిపెట్టుకుంది. అటు ఓడిన పంజాబ్‌కు జూన్1న జరిగే రెండో క్వాలిఫయర్‌లో ఆడే అవకాశముంది. గుజరాత్-ముంబై మ్యాచ్ విజేతతో ఈ పోరు ఉంటుంది. పటిష్ఠ బ్యాటింగ్ లైనప్ కలిగిన పంజాబ్‌ను ఆర్‌సీబీ బౌలర్లు చెడుగుడు ఆడేయడంతో 14.1 ఓవర్లలో 101 పరుగులకే కుప్పకూలింది. స్టొయినిస్ (26), ప్రభ్‌సిమ్రన్ (18), ఒమర్జాయ్ (18) మాత్రమే రెండంకెల స్కోర్లు సాధించారు. సుయాష్, హాజెల్‌వుడ్‌లకు మూడేసి.. యష్ దయాల్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో బెంగళూరు 10 ఓవర్లలో 2 వికెట్లకు 106 పరుగులు చేసి నెగ్గింది. సాల్ట్ (27 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 56 నాటౌట్) అర్ధసెంచరీ సాధించాడు.

లీగ్ దశలో అత్యద్భుత ప్రదర్శనతో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు.. ఆ రెండింటి మధ్య క్వాలిఫయర్1 మ్యాచ్ అంటే అభిమానులు ఏ స్థాయిలో ఊహించుకుంటారు? ఈ హోరాహోరీ పోరులో గెలిచి ఫైనల్‌కు వెళ్లే జట్టేదో తెలుసుకునేందుకు అత్యంత ఆసక్తిగానే ఎదురుచూశారు. కానీ ఉత్కంఠభరితంగా సాగాల్సిన ఆట పూర్తి ఏకపక్షమైంది. బెంగళూరు బౌలర్ల ధాటికి బెంబేలెత్తిన పంజాబ్ కనీసం వంద పరుగులు చేసేందుకే ఆపసోపాలు పడింది. ఇక 101 పరుగుల లక్ష్యాన్ని పది ఓవర్లలోనే ముగించిన ఆర్‌సీబీ తొమ్మిదేళ్ల తర్వాత ఫైనల్‌కు చేరింది.



ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా సుయాష్ శర్మ నిలిచాడు.

### 10 ఓవర్లలోనే..:

ఇదే వేదికలో కోల్‌కతాపై 111 పరుగుల స్కోరును పంజాబ్ కాపాడుకోగలిగింది. ఈసారి కూడా అలాంటి ఫలితాన్ని రిపీట్ చేస్తుందేమో అని ఆ జట్టు ఫ్యాన్స్ ఆశలు పెట్టుకున్నారు. కానీ మైదానంలో అంత సీన్ కనిపించలేదు. కేవలం 102 పరుగుల ఛేదనే అయినప్పటికీ ఓపెనర్ సాల్ట్ మెరుపు ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. విరాట్ (12) వికెట్‌తో పేసర్ జేమిసన్ నాలుగో ఓవర్‌ను మెయిడిన్‌గా వేశాడు. కానీ సాల్ట్ మాత్రం ఆరంభం నుంచే బ్యాట్‌కు పనిజెప్పాడు. అర్ష్‌దీప్ ఓవర్‌లో 4,6తో పాటు జేమిసన్ ఓవర్‌లో 4,4,4,6తో 21 పరుగులు రాబట్టాడు. దీంతో పవర్‌ప్లేలోనే 61/1 స్కోరుతో సగం కంటే ఎక్కువే లక్ష్యాన్ని పూర్తి చేసింది. అటు మయాంక్ (19) ముషీర్ ఓవర్‌లో 6,4 సాధించి అవుటయ్యాడు. 23 బంతుల్లో సాల్ట్ హాఫ్ సెంచరీ పూర్తయ్యాక..పదో ఓవర్‌లో కెప్టెన్ పటీదార్ (15 నాటౌట్) 4,6తో 14 రన్స్ రాబట్టి మ్యాచ్‌ను ముగించాడు.

తిప్పేసిన సుయాష్: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్‌ను ఆర్‌సీబీ బౌలర్లు బెంబేలెత్తించారు. భారీ ఛేదన కోసం బరిలోకి దిగిన చందాన బ్యాటర్లంతా వేగంగా ఆడేందుకు ప్రయత్నించి మూల్యం చెల్లించుకున్నారు. నిర్లక్ష్యపు షాట్లతో చేజేతులా వికెట్లను సమర్పించుకున్నారు. అటు పేసర్లు హాజెల్‌వుడ్, భువీ, యష్‌లతో పాటు స్పిన్నర్ సుయాష్ బ్యాటర్లను ఏమాత్రం కుదురుకోనీయలేదు. ఏకంగా ఎనిమిది మంది బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమై పెవిలియన్‌కు చేరారు. స్టొయినిస్ ఆత్మవిశ్వాసంతోనే కనిపించినా ఎక్కువ సేపు క్రీజులో నిలువలేకపోయాడు. రెండో ఓవర్‌లో ఓపెనర్ ప్రియాన్ష్ (7)ను యష్ అవుట్ చేశాక వికెట్ల పతనం ఎక్కడా ఆగలేదు. పవర్‌ప్లే ముగిసేలోపే ప్రభ్‌సిమ్రన్, కెప్టెన్ శ్రేయాస్ (2), ఇన్‌గ్లిస (4) పెవిలియన్‌లో కూర్చున్నారు. అప్పటికి స్కోరు 38/4 మాత్రమే. ఆ తర్వాతైనా జాగ్రత్తగా ఆడతారనుకుంటే మధ్య ఓవర్లలో సుయాష్ సుడులు తిరిగే బంతులకు బలయ్యారు. తొమ్మిదో ఓవర్‌లో తను శశాంక్ (3), అరంగేట్ర బ్యాటర్ ముషీర్ (0)లను అవుట్ చేశాడు. ఇక రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో ఎదురుదాడికి దిగిన స్టొయినిసను తన తర్వాతి ఓవర్‌లోనే సుయాష్ దెబ్బతీయడంతో పంజాబ్ కనీసం వంద పరుగులైనా చేస్తుందా? అనిపించింది. అయితే ఒమర్జాయ్ పుణ్యమా అంటూ అతికష్టమ్మీద స్కోరు మూడంకెలకు చేరింది. 15వ ఓవర్ తొలి బంతికే ఒమర్జాయ్‌ను హాజెల్‌వుడ్ అవుట్ చేయడంతో పంజాబ్ ఇన్నింగ్స్ మరో 35 బంతులుండగానే ముగిసింది.



# జ్యోతికి స్వర్ణం

**4x 400 రిలేలో తెలుగమ్మాయి కుంజా రజితకు పసిడి**

**స్టీపుల్ చేజ్‌లో సబ్లే అదుర్స్**

**ఆసియా అథ్లెటిక్స్**



గుమి (కొరియా): ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్సమూడోరోజు తెలుగమ్మాయిలు రెండు స్వర్ణాలు సాధించారు. జ్యోతి యర్రాజి మీట్ రికార్డు టైమింగ్‌తో స్వర్ణం నెగ్గగా..రిలేలో కుంజా రజిత పసిడి అందుకుంది. ఇక స్టీపుల్ చేజ్‌లో 36 ఏళ్ల తర్వాత అవినాష్ సబ్లే బంగారు పతకాన్ని అందించాడు. క్రీడలకు మూడో రోజైన గురువారం మూడు స్వర్ణాలు సహా ఆరు పతకాలు సాధించిన భారత్ మొత్తం 14 మెడల్స్‌తో రెండో స్థానంలో కొనసాగుతోంది. మహిళల 100 మీ. హర్డిల్స్‌లో డిఫెండింగ్ చాంప్ జ్యోతి 12.96 సెకన్ల టైమింగ్‌తో టాప్‌లో నిలిచింది. ఈ క్రమంలో 2000లో సూ యిపింగ్ (చైనా) 12.99 సెకన్ల రికార్డును జ్యోతి అధిగమించింది. అంతేకాకుండా ఈ ఈవెంట్‌లో స్వర్ణాన్ని నిలబెట్టుకొన్న ఐదో అథ్లెట్‌గా కూడా యర్రాజీ రికార్డులకెక్కింది. తనాక (జపాన్) రజతం, ఉ యన్ని (చైనా) కాంస్యం దక్కించుకొన్నారు. మహిళల 4400 రిలేలో తెలుగమ్మాయి కుంజా రజితతోపాటు జిస్నా మాథ్యూ, రూపల్ చౌధరి, శుభా వెంకటేశన్‌లతో కూడిన భారత బృందం 3 నిమిషాల 34.18 సెకన్ల టైమింగ్‌తో స్వర్ణం నెగ్గగా.. వియత్నాం రజతం, శ్రీలంక కాంస్యం సాధించాయి.



# ఉత్తమ చిత్రంగా 'కల్కి 2898 ఏడీ'

## తెలంగాణలో 'గద్దర్ ఫిల్మ్ అవార్డుల'ను ప్రకటించిన ప్రభుత్వం

- గద్దర్ అవార్డులను ప్రకటించిన జయసుధ, దిల్ రాజు... ఉత్తమ నటుడు అల్లు అర్జున్!
- 14 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ సినీ పురస్కారాలు
- జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు వివరాల వెల్లడి
- 2024 ఉత్తమ చిత్రంగా 'కల్కి 2898 ఏడీ' ఎంపిక
- 'పుష్ప 2' చిత్రానికిగానూ అల్లు అర్జున్‌కు ఉత్తమ నటుడి పురస్కారం
- ఎన్టీఆర్, రఘుపతి వెంకయ్య వంటి ప్రముఖుల పేర్లతో ప్రత్యేక అవార్డులు






తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించనున్న 'గద్దర్ ఫిల్మ్ అవార్డుల'ను జ్యూరీ ఛైర్‌పర్సన్, ప్రముఖ నటి జయసుధ ప్రకటించారు. గురువారం ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుతో కలిసి ఆమె మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. సుమారు 14 సంవత్సరాల విరామం అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఈ సినిమా పురస్కారాలను ప్రకటించడం గమనార్హం. ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ స్మారకార్థం ఈ అవార్డులకు ఆయన పేరు పెట్టారు. ఈ అవార్డుల కోసం మొత్తం 1248 నామినేషన్లు వచ్చినట్లు జయసుధ తెలిపారు. వీటిని జ్యూరీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి విజేతలను ఎంపిక చేశారని వివరించారు. 2014 జూన్ నుండి 2023 డిసెంబర్ 31 వరకు విడుదలైన చిత్రాలకు సంబంధించి, ప్రతి ఏడాదీ ఒక ఉత్తమ చిత్రానికి అవార్డు ప్రకటిస్తున్నారు. అలాగే, 2014 నుండి 2023 మధ్య సెన్సార్ పూర్తి చేసుకున్న చిత్రాలను ఇతర కేటగిరీల కింద పరిగణనలోకి తీసుకున్నారు. ఇక 2024 సంవత్సరానికి సంబంధించి అన్ని విభాగాల్లోనూ అవార్డులను ప్రకటించారు. ఈ పురస్కారాల్లో తెలుగు చిత్రాలతో పాటు ఉర్దూ సినిమాలకు కూడా ప్రాధాన్యత కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటీనటులతో పాటు మొత్తం 21 మందికి వ్యక్తిగత, స్పెషల్ జ్యూరీ అవార్డులను అందించనున్నారు. వీటితో పాటు తెలుగు సినిమాకు సేవలందించిన లెజెండ్స్ గౌరవార్థం ఎన్టీఆర్, పైడి జయరాజ్, బీఎన్ రెడ్డి, నాగిరెడ్డి-చక్రపాణి, కాంతారావు, రఘుపతి వెంకయ్య వంటి వారి పేర్లతో ప్రత్యేక పురస్కారాలను కూడా ఏర్పాటు చేసినట్లు జయసుధ, దిల్ రాజు వెల్లడించారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ తేదీని త్వరలోనే ప్రకటిస్తామని నిర్వాహకులు తెలిపారు.




### 2024 సంవత్సరానికి ప్రకటించిన కొన్ని ప్రధాన అవార్డులు:

మొదటి ఉత్తమ చిత్రం: కల్కి 2898 ఏడీ
రెండో ఉత్తమ చిత్రం: పొట్టేల్
మూడో ఉత్తమ చిత్రం: లక్కీ భాస్కర్

ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప 2)
ఉత్తమ నటి: నివేతా థామస్ (35 ఇది చిన్న కథ కాదు)
ఉత్తమ దర్శకుడు: నాగ్ అశ్విన్ (కల్కి)
ఉత్తమ సహాయ నటుడు: ఎస్.జె. సూర్య (సరిపోదా శనివారం)
ఉత్తమ సహాయ నటి: శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్)
ఉత్తమ సంగీత దర్శకుడు: బీమ్స్ (రజాకార్)
ఉత్తమ నేపథ్య గాయకుడు: సిద్ శ్రీరామ్ (ఊరి పేరు భైరవకోన %-% 'నిజమే నే చెబుతున్నా' పాటకు)
ఉత్తమ నేపథ్య గాయని: శ్రేయ ఘోషల్ (పుష్ప 2 %-% 'సూసేకి అగ్గిరవ్వ కళ్లెత్తితే' పాటకు)
ఉత్తమ హాస్య నటులు: సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా 2)
ఉత్తమ బాల నటులు: మాస్టర్ అరుణ్ దేవ్ (35 ఇది చిన్న కథ కాదు), బేబీ హారిక
ఉత్తమ గీత రచయిత: చంద్రబోస్ (రాజూ యాదవ్)
ఉత్తమ సినిమాటోగ్రాఫర్: విశ్వనాథ్ రెడ్డి (గామి).

## రవితేజ 'మాస్ జాతర' రిలీజ్ డేట్ ఫిక్స్



మాస్ మహారాజా రవితేజ, భాను భోగవరపు కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' అనేది ట్యాగ్ లైన్. ఈ సినిమాను వినాయక చవితి సందర్భంగా ఆగస్టు 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు తాజాగా చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. దీంతో అభిమానులు వినాయక చవితి పండక్కి థియేటర్స్ లో మాస్ జాతరే అంటున్నారు. ఇక, ఈ మూవీలో రవితేజ సరసన శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. వీరిద్దరూ గతంలో 'ధమాకా'తో ప్రేక్షకులను అలరించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ పూర్తిచేసుకొని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. కాగా, 'ధమాకా' తర్వాత రవితేజకు పెద్ద హిట్ దక్కలేదు. గతేడాది విడుదలైన ఈగల్, మిస్టర్ బచ్చన్ చిత్రాలు తీవ్రంగా నిరాశపరిచాయి. దీంతో 'మాస్ జాతర' ద్వారా రవితేజ ఎలాగైనా హిట్ కొట్టాలనే కసితో ఉన్నారు.

## క్రేజీ ప్రాజెక్ట్ దక్కించుకున్న డ్రాగన్ బ్యూటీ

ఈ ఏడాది ఆరంభంలో 'డ్రాగన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముద్దుగుమ్మ కయాదు లోహర్. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించిన డ్రాగన్ సినిమా సూపర్ హిట్‌గా నిలవడంతో కయాదు లోహర్ ఒక్కసారిగా స్టార్ హీరోయిన్‌గా మారింది. అంతకు ముందు తెలుగులో అల్లూరి అనే సినిమాలో నటించిన ఈ అమ్మడికి అంతగా గుర్తింపు దక్కలేదు. కానీ డ్రాగన్ సినిమాతో తెలుగులోనూ ఈమెకు మంచి పాపులారిటీ దక్కడం మాత్రమే కాకుండా టాలీవుడ్ నుంచి పిలుపు అందింది అనే వార్తలు వస్తున్నాయి. ఒకటి రెండు సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. అతి త్వరలోనే ఆ తెలుగు సినిమాలు ఏంటి అనే విషయంలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం తమిళ్‌లో రెండు మూడు సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు తాజాగా మలయాళ సినిమాలో ఛాన్స్ దక్కించుకుంది. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నటిస్తున్న ఐయామ్ గేమ్ అనే సినిమాలో కయాదుకు ఛాన్స్ దక్కిందనే వార్తలు జోరుగా వస్తున్నాయి. మలయాళ సినిమా ఇండస్ట్రీలోనే కాకుండా దుల్కర్ సల్మాన్‌కి అన్ని భాషల్లోనూ అభిమానులు ఉన్నారు. ముఖ్యంగా టాలీవుడ్‌లో ఈయన చేసిన ప్రతి సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అందుకే దుల్కర్ సల్మాన్ మలయాళంలో సినిమా చేస్తూ ఉన్నా కూడా తెలుగు ప్రేక్షకుల్లో ఆసక్తి ఉంటుంది. అలాంటి క్రేజీ స్టార్ సినిమాలో కయాదు నటించడం వల్ల కచ్చితంగా మంచి ఫలితం ఉంటుంది. ప్రస్తుతం కయాదు చేస్తున్న సినిమాల్లో అన్నింటి కంటే దుల్కర్‌తో చేయబోతున్న సినిమా ఆమెకు స్టార్‌డం తెచ్చి పెడుతుంది అనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. డ్రాగన్ సినిమాతో వచ్చిన పాపులారిటీని సద్వినియోగం చేసుకుంటూ ఉన్న కయాదు లోహర్ తక్కువ సమయంలోనే పాపులర్ స్టార్స్ సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంటుంది. ముందు ముందు కూడా కయాదు లోహర్ సూపర్ హిట్ సినిమాల్లో నటించాలని అభిమానులు కోరుకుంటున్నారు.





## 'ఓజీ'లో నారా రోహిత్ కాబోయే భార్య

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా, యువ దర్శకుడు సుజీత్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న భారీ యాక్షన్ చిత్రం 'ఓజీ' గురించి ఒక ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ సినిమాలో నటుడు నారా రోహిత్ కాబోయే భార్య శిరీష నటిస్తున్నారన్న వార్త కొంతకాలంగా ప్రచారంలో ఉండగా, ఇప్పుడు ఈ విషయాన్ని నారా రోహిత్ స్వయంగా ధ్రువీకరించారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్‌తో కలిసి నటించిన 'భైరవం' సినిమా ప్రచార కార్యక్రమాల్లో నారా రోహిత్ చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా సాయి ధరమ్ తేజ్‌తో కలిసి చిత్ర బృందం ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ సందర్భంగా 'ఓజీ' సినిమా గురించి ఏదైనా తాజా సమాచారం పంచుకోవాలని సాయి ధరమ్ తేజ్ కోరగా, దీనికి సమాధానంగా నారా రోహిత్ "'ఓజీ'లో నాకు కాబోయే భార్య శిరీష నటించింది. ఈ సినిమాలో తనకు ఒక కీలకమైన పాత్ర పోషించే అవకాశం దక్కింది" అని తెలిపారు. ఈ ప్రకటనతో శిరీష 'ఓజీ'లో నటిస్తున్నారన్న వార్తలకు అధికారిక ముద్ర పడినట్లయింది. ఇన్ని రోజులు ఈ విషయాన్ని ఎందుకు చెప్పలేదంటూ మంచు మనోజ్ నారా రోహిత్‌ను సరదాగా ఆటపట్టించాడు. 'ఓజీ' సినిమా చిత్రీకరణ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ముగింపు దశకు చేరుకున్న ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో పవన్ కల్యాణ్ మునుపెన్నడూ చూడని ఒక శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హాష్మీ ఈ చిత్రంలో ప్రతినాయకుడి పాత్రలో నటిస్తుండగా, ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్నారు.

## 'హరిహర వీరమల్లు'కు పవన్ డబ్బింగ్



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న తాజా చిత్రం హరిహర వీరమల్లు. వచ్చే నెల 12న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో భాగంగా పవన్ తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్‌ను పూర్తి చేసినట్లు మేకర్స్ ప్రకటించారు. తన బిజీ షెడ్యూల్‌లోనూ రాత్రి 10 గంటలకు డబ్బింగ్ మొదలు పెట్టి నాలుగు గంటల్లోనే పూర్తి చేసినట్లు వెల్లడించారు. డబ్బింగ్‌కు సంబంధించిన ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. "పవర్ స్టార్మ్‌కి సిద్ధంగా ఉండండి. జూన్ 12న సినిమా థియేటర్లలో కలుద్దాం" అంటూ రాసుకొచ్చారు. ఇక, ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా తెరకెక్కించనుండగా.. ఫస్ట్ పార్ట్ 'హరిహర వీరమల్లు: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో జూన్ 12న విడుదలవుతుంది. పవన్ సరసన హీరోయిన్‌గా నిధి అగర్వాల్ నటించగా.. అనుపమ్ ఖేర్, బాబీ డియోల్, నోరా ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్తా, సునీల్, నాజర్, కబీర్ సింగ్, సుబ్బరాజు తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఎ.దయాకర్‌రావు ఈ మూవీని నిర్మిస్తున్నారు. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి సంగీతం అందించారు. ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా నుంచి ఇప్పటికే విడుదలైన 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో', 'అసుర హననంస పాటలతో పాటు బుధవారం విడుదలైన 'తార తార నా కళ్లు.. వెన్నెల పూత నా ఒళ్లు' శ్రోతులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.